VISALAANDHRA VIJAYAWADA—Phone No. 378

రిజిస్టరు నెం. 6097. 4 పేజీలు : ఒక అణా

విశాలాంధ్ర

సంపుట 2 ★ విజయవాడ : సోమవారం; ఫిబ్రవరి 8; 1954 ★ సంచిక 322

ఆంధ్ర బడ్జెటు సమావేశంలో ఆరు ప్రధానమైన బిల్లులు

కర్నూలు, ఫిబ్రవరి 7

ఆంధ్ర శాసనసభ బడ్జెటు సమావేశంలో ప్రభుత్వం ఆరు ప్రధానమైన బిల్లులను ప్రవేశపెట్టుకున్నది. అవి : కర్నూలు సర్దారీ బిల్లు, అభివృద్ధిపన్ను విధింపుబిల్లు, జిల్లాబోర్డు ప్రత్యేకాధికారుల పదవీ పరిమితి పొడిగింపు బిల్లు, తిరుపతి విశ్వవిద్యాలయం బిల్లు, దేవాదాయ ధర్మాదాయబిల్లు, బంజరు భూములబిల్లు. వీటిలో మొదటి మూడుబిల్లులపైన తీవ్రమైన ప్రతిఘటనను ప్రభుత్వం ఎదుర్కొనవలసి వుంటుందని ఇక్కడ అభిజ్ఞులు భావిస్తున్నారు. (ఆ. వి.)

4 రోజుల్లో 16 ఫ్రెంచి సైనికదళాల విధ్వంసన

హనోయి, ఫిబ్రవరి 6

వియత్నాంలోని డీన్ బీన్ ఫు ఉర్గాంకి, లావోస్‌లోని లువాంగ్ ప్రబాంగ్ నగరానికి మధ్యనున్న రంగాలలో గత నాలుగు రోజుల్లోనూ మొత్తం 16 ఫ్రెంచి సైనికదళాలు సర్వనాశనమయినాయని వియత్‌మిన్ రేడియో తెలిపింది. గడచిన ఏడాదిలో మొత్తం 90 శాతమంది ఫ్రెంచి సైనికులు నష్టపోయారని నవదేశీ వార్తాసంస్థ తెలిపింది.

బ్రిటిషువారి జోక్యంలేకుండా మనపొగాకు ఎగుమతికి సౌకర్యం

కల్పించాలని కేంద్ర వాణిజ్యమంత్రికి గుంటూరులో వివిధ ప్రజా సంస్థల మెమొరాండం

ఖాన్‌అబ్దుల్ గఫర్‌ఖాన్‌పై పాక్ ప్రభుత్వ నిర్బంధం

ఇప్పటికీ కొనసాగుతున్నట్లు వెల్లడి

లాహోరు, ఫిబ్రవరి 6

రావల్పిండి ప్రభుత్వ అతిథి భవనాల ఆవరణ దాటటానికి తనకు ఇప్పటికీ పాకిస్తాన్ ప్రభుత్వం అనుమతి ఇవ్వలేదని ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్ ఒక ప్రకటనలో తెలియజేశాడు.

పాకిస్తానేతర ప్రాంతంనుండి పలువురు మిత్రులు గఫార్‌ఖాన్ విడుదలకు అభినందిస్తూ తంతిసందేశాలు పంపుతున్నారు. ఆ అభినందనలకు సమాధానంగా ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్ రావల్పిండినుండి నేడీక్రింది ప్రకటన చేశాడు.

"నేను జైలులో ఉండగా మిత్రులకు ఉత్తరాలు వ్రాసేహక్కుండేది. ఇప్పుడు నాకు ఆ స్వాతంత్ర్యం కూడా లేదు. నన్ను నిడుదల చేసినట్లు ప్రభుత్వం ప్రకటించింది. కాని వాస్తవానికి నేను రావల్పిండి ప్రభుత్వ అతిథిగృహంనుండి బైటికి పోవటానికి వీలులేదు. మిత్రులను బంధువులను చూడటానికి అవకాశం లేదు. ఉత్తరాలు వ్రాసేహక్కులేదు. ఇది నిజపరిస్థితి కనుక పత్రికా ప్రకటనద్వారా నన్ను అభినందించిన మిత్రులకు సమాధానం ఇస్తున్నాను." అని శ్రీ గఫార్‌ఖాన్ తన ప్రకటనలో తెలియజేశాడు.

ఉర్దూపత్రిక విలేఖరి కథనం

లాహోరులో ప్రకటించబడే ఉర్దూపత్రిక 'తామీర్' విలేఖరి ఈ మధ్య గఫార్‌ఖాన్‌ను సందర్శించి వచ్చాడు. ఆ విలేఖరి తన అనుభవాలను ఇలా వర్ణించాడు.

"నేను గఫార్‌ఖాన్‌ను చూచినపుడు ఆయన చాలా శారీరకాశక్తుడుగా ఉన్నాడు. 6 సంవత్సరాల జైలు జీవితం ఫలితంగా జీర్ణకోశవ్యాధి, డయాబిటిస్ వంటివి కలవాడై బాధ పడుతున్నాడు. వృద్ధాప్యము ప్రవేశించింది. కాని మనోధైర్యము ఏమీ తగ్గలేదు.

"రావల్పిండి ప్రభుత్వ అతిథి భవనంలో నేను ఆయనను కలుసుకున్నాను. ఆవరణ గోడల వైపు చూపిస్తూ గఫార్‌ఖాన్' నా స్వాతంత్ర్యానికి నిరోధాలు అగోడలు, నన్ను నిడుదల చేశామని ప్రకటించటం శుద్ధ మోసం. ప్రస్తుత పరిస్థితి జైలుకంటే అధ్వాన్నంగానుంది. తిరిగి నన్ను జైలుకు పంపితే, ప్రజలకు వాస్తవస్థితి బయటపడుతుంది," అని గఫార్ ఖాన్ అన్నారు.

పాక్ అమెరికా ఒడంబడిక

పాక్ అమెరికా ఒడంబడిక విషయమై గఫార్‌ఖాన్ ఆ విలేఖరితో ఈ క్రింది భావగర్భితమైన వాక్యాలను అన్నాడు.

"ఏషియా, ఈజిప్టు, ఇరాన్, టర్కీలకు వ్యవహారాలలో జోక్యం కలిగించుకొని అక్కడ అరిష్టాలన్నిటికీ కారణమైనదో, ఆసియా పాకిస్తాన్‌పైనుకూడా కన్నువేసింది. దాని కబంధ హస్తాలు పాకిస్తాన్ వైపు ప్రసరిస్తున్నవి. ఈరోజు పరిస్థితులు చాలా దారుణంగా ఉన్నాయి. అని గఫార్‌ఖాన్ అన్నాడు.

కేంద్ర విద్యాసలహా సంఘ సమావేశం

నూతన ప్రాథమిక విద్యా విధానాన్ని చర్చి చే సూచన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6

రేపటి నుండి ఇక్కడ జరుగబోయే సమావేశంలో కొత్తగా రూపొందించిన ప్రాథమిక విద్యావిధానాన్ని గురించి చర్చించుతారని తెలుస్తోంది.

మన రాష్ట్రప్రభుత్వం తరఫున కొనసాగే ఈ సమావేశాన్ని కేంద్ర విద్యామంత్రి మౌలానా అజాద్ ప్రారంభిస్తారు.

ఈ సమావేశంలో విశ్వవిద్యాలయ విద్యాకమిషన్ నివేదికను, సెకండరీ విద్యాకమిషన్ సిఫారసులను కూడా చర్చిస్తారు.

అమెరికాలో ఆర్థిక మాంద్యం

ట్రూమన్ వివరణ

న్యూయార్కు, ఫిబ్రవరి 6

"అమెరికా ప్రభుత్వ కాళ్లల్లోచిక్కుకున్నవారిని ఏరివేయడం అన్న సాకుతో మెకార్తీ కమిటీవారు సాగిస్తున్న కార్యకలాపాలు అమెరికా చరిత్రలో ఇంతవరకు కని విని ఎరుగని పెద్దమోసం," అని అమెరికా మాజీ అధ్యక్షుడు ట్రూమన్, ఇక్కడి రేడియోలో ప్రసంగిస్తూ అన్నారు. అ కాళ్లల్లో ఎవరయినా కమ్యూనిస్టులుంటే తన హయాంలోనే ఏరివేశాడట.

"నిరుడు అయోధ్య పరిశ్రమలో ప్రారంభమయిన మాంద్యం, ఇప్పటికప్పుడే తక్కిన మార్కెట్లకు వ్యాపించింది. ఇక రాబోయే సంక్షోభంకూడా ఇలాగే విస్తరిస్తుంది. మాంద్యంలేదని కొందరంటున్నారు. అలాగయితే ఆర్థిక సంపద పెరగడంలేదేమిటి? కార్మికుల కనీస వేతనాలను పెంచుతామని, మాటపరుకు వాగ్దానం చేసేపాటి గుండెబ్బలు మైకాళనబడతేమో?" అని అడగన్నారు.

తమ్యూనిస్టు అభ్యర్థి గెలుపు

రాజమండ్రి మునిసిపల్ ఉప ఎన్నికలలో

రాజమండ్రి, ఫిబ్రవరి 6

రాజమండ్రి 12 వ వార్డుకు ఉప ఎన్నిక నిన్న జరిగింది. ఈనెల 5 న ఓట్లు లెక్కింపు జరిగింది. కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థి డాక్టరు గరికిపాటి రాజారావుగారు స్వతంత్ర అభ్యర్థి శ్రీ ఆకుల సత్యనారాయణగారిపై (ప్రజాపార్టీ, ప్రజాసోషలిస్టుపార్టీల బలపర్చిన అభ్యర్థి) 164 ఓట్లమెజారిటీతో నెగ్గారు.

మొత్తం పోలయిన ఓట్లు	1074
డా॥ రాజారావుగారికి పడిన ఓట్లు	619
శ్రీ ఆకుల సత్యనారాయణగారికి పడిన ఓట్లు	455

(వి. వి.)

కుంభనగర్ ప్రమాదం

ప్రభుత్వ విచారణ కమిటీ నియామకం

అలహాబాదు, ఫిబ్రవరి 7

కుంభనగర్‌లో జరిగిన ప్రమాద కారణాలను విచారించేందుకై ముగ్గురు సభ్యులతో కూడిన ఒక కమిటీని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం నియమించింది.

పాకిస్తాన్-ఇండియాలపై పెత్తనానికి అమెరికా ఎత్తు

అమెరికా పాకిస్తాన్ సైనిక ఒడంబడికను ఖండిస్తూ మేజర్ జనరల్ సోఖే ఉద్ఘాటన

బొంబాయి, ఫిబ్రవరి 6

పాక్ – అమెరికా సైనిక సంధి ద్వారా, అమెరికా ప్రభుత్వం మొదట పాకిస్తాన్‌ను, తర్వాత భారతదేశాన్ని తన వలసదేశాలుగా చేసుకోటానికి ప్రయత్నిస్తున్నదని, నేడిక్కడ జరిగిన ఒక బహిరంగ సభలో మేజర్ జనరల్ సోఖే ఉద్ఘాటించాడు.

బొంబాయి శాంతిసంఘం ఆధ్వర్యాన మాటుంగాలో జరిగిన బహిరంగ సభకు మేజర్ జనరల్ సోఖే అధ్యక్షత వహించాడు. అఖిలభారత శాంతి సంఘ ఉపాధ్యక్షుడైన సోఖేకు ఈ సమస్యనే స్టాలిన్ శాంతి బహుమానం ఇవ్వబడిన విషయం పాఠకులకు విదితమే.

మేజర్ జనరల్ సోఖే తన ప్రసంగములో ఇలా అన్నారు:

"ఈ ఒడంబడికను సాధ్యమగా తీసుకుని పాకిస్తాన్ ప్రజలపై మనము శ్వేతభావము ఏర్పాటుచేయకూడదు. ప్రపంచం అన్నిదేశాల ప్రజలకలెనే, పాకిస్తాన్ ప్రజలు కూడా శాంతి కాముకులు. కాని అమెరికా ప్రభుత్వం పాకిస్తాన్ ప్రజలను మోసపుచ్చి, బహు తెలివిగా, యుద్ధ శిబిరంవైపు నడిపిస్తున్నది.

"పాక్ అమెరికా సైనిక ఒడంబడికను అవకాశంగా తీసుకొని హిందూమతస్థుల ద్వేషులని రెచ్చగొట్టబడలేదని కొందరు ప్రయత్నిస్తున్నారు. ఉభయ దేశాల ప్రజలను పెడయార్థాలలో పెట్టటానికి ఇప్పటికే కొన్ని ప్రయత్నాలు జరిగినవి.

"భారత ప్రజలు విశ్వసతతో తమ స్వాతంత్ర్యాన్ని కాపాడుకోవాలి. భారతదేశం ఆత్మ రక్షణ చేసుకోగల సామర్థ్యాన్ని కలిగించేందుకు రాబోవు ఐదు సంవత్సరాలలో ప్రభుత్వం పూనుకోవాలి" అని సోఖే తన ప్రసంగంలో తెలియజేశాడు.

"మొత్తం దూరప్రాచ్యాన్ని తన పెత్తనంకిందికి తెచ్చుకోవాలని అమెరికా చేస్తున్న ప్రయత్నాలలో పాక్ అమెరికా సైనిక ఒడంబడిక మొదటి మెట్టు. ఈ ఒడంబడికను వ్యతిరేకించటం మన తీవ్రమైన కర్తవ్యం. ఏమగ్రీమెంటుగా అమెరికా చేస్తున్న కేంద్ర విద్యాసంస్థలో సంఘ సమావేశంలో కొత్తగా రూపొందించిన ప్రాథమిక విద్యావిధానాన్ని గురించి చర్చించుతారని తెలుస్తోంది.

మన రాష్ట్రప్రభుత్వం తరఫున కొనసాగే ఈ సమావేశాన్ని కేంద్ర విద్యామంత్రి మౌలానా అజాద్ ప్రారంభిస్తారు.

ఈ సమావేశంలో విశ్వవిద్యాలయ విద్యాకమిషన్ నివేదికను, సెకండరీ విద్యాకమిషన్ సిఫారసులను కూడా చర్చిస్తారు.

దేశంలో సిగరెట్ పరిశ్రమను అభివృద్ధి చేయాలని అభ్యర్థన

[విశాలాంధ్ర విలేఖరి]

గుంటూరు, ఫిబ్రవరి 7

బ్రిటిషు కంపెనీల గుత్తఅధికారం ఫలితంగా పొగాకు పరిశ్రమలో వచ్చిన తీవ్ర దుస్థితిని తొలగించడానికి ప్రభుత్వం వెంటనే తగు చర్యలు తీసుకోవాలని, ఈ కంపెనీల ప్రమేయంలేకుండా స్థానిక వర్తకులు సరాసరి పొగాకు ఎగుమతి చేసుకోడానికి సౌకర్యాలు కల్గించాలని, ప్రస్తుతం నిల్వపడిపోయిన పొగాకు గిట్టుబాటు ధరలకు విడుదల చేసే బాధ్యత ప్రభుత్వం వహించాలని కోరుతూ కేంద్ర వాణిజ్యశాఖ మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారికి వివిధ ప్రజాసంస్థలు పార్లమెంటు సభ్యులు కలిసి నేడిచట మెమొరాండంసమర్పించారు.

గుంటూరు జిల్లా రైతు సంఘం చిలకలూరిపేట మహాసభలో నిండుమించబడిన గుంటూరుజిల్లా పొగాకు ఉత్పత్తిదారులు, వర్తకులు ప్రతినిధివర్గం, పొగాకు కార్మిక సంఘాలవారు కేంద్ర మంత్రికి ఈ మెమొరాండం సమర్పించారు.

ప్రతినిధివర్గంలో కార్మిక నాయకులు శ్రీ మల్లయ్యలింగం, వెంకయ్య, నాగయ్యగార్లు, జిల్లారైతుసంఘ అధ్యక్ష కార్యదర్శులు, శ్రీ వాసిలాల గోపాలకృష్ణయ్య ఎం. ఎల్. ఏ, శ్రీ కొరటాల సత్యనారాయణగార్లు; పార్లమెంటు సభ్యులు శ్రీయుతులు ఎస్. వి. యల్. నరసింహం, కాసేటి మోహనరావు, చాపలపుడుగు రామయ్యచౌదరి, కడియాల గోపాలరావు, పి. వి. రాఘవస్వామి, శాసనసభ్యులు శ్రీయుతులు జిల్లా వెంకయ్య, మాదాల నారాయణస్వామి, కరణం రంగారావు, గొరకపూడి జోసెఫ్‌గార్లున్నారు.

ఆ మెమొరాండంలో ఇలా ఉంది:

తెలుగుదేశంలో, ముఖ్యంగా గుంటూరు జిల్లాలోని ఆర్థిక జీవితంలో పొగాకు ఉత్పత్తి, పొగాకు వ్యాపారమూ చాల ప్రముఖస్థానం వహిస్తున్నాయి. భారతదేశంలో ఉత్పత్తి అయ్యే మొత్తం పొగాకులో మూడో వంతుపైగా ఆంధ్రదేశంలోనే ఉత్పత్తి అవుతూంది. పొగాకు వ్యాపారం విదేశీయులచేతిలో వుండడంచేత పొగాకు రైతులు, వ్యాపారులూ ధ్వంసం అయిపోతూందనీ, పొగాకు పరిశ్రమనుద్ధరించాలంటూ ఆందోళనలు జరుగుతూందని ఎన్నో మార్లు కేంద్రప్రభుత్వం దృష్టికి తేలజేసింది. విదేశాలలో స్థిరమైన బజార్లు సంపాదించడం, మనదేశంలో సిగరెట్ పరిశ్రమను వృద్ధిపరచే చర్యలు తీసుకోవడం జరిగితే తప్ప పొగాకు ఉత్పత్తిదారులు, వ్యాపారం, పరిశ్రమ బాగుపడవు.

పొగాకు ఉత్పత్తిదారులు మహాకార వర్తకులపై తనిదేసేటందుకు ఎంతో ఉత్సాహం కనబరుస్తున్నారు. విదేశపు బజార్లకు కాలవలసిన సరుకును కష్టపెట్టేటందుకై ఎందరో వ్యాపారులు సంసిద్ధత చూపుతున్నారు. కాని వారికి కేంద్రప్రభుత్వంగానిరాష్ట్రప్రభుత్వాలుగాని ఏవిధమైన ప్రోత్సాహమూ ఇవ్వడంలేదు. ఉన్న సహకార సంఘాలలో ఘోరస్వార్థులు దూరి వానిని భగ్నంచేయడానికి ప్రయత్నిస్తున్నారు. స్థానిక ఉద్యోగివర్గంకూడా ఆ పనే చేస్తూంది. వర్తకులు రైతులవద్ద తీసుకొన్న సరుకులకు ధరను చెల్లించలేకుండా వున్నారు. కొందరు అ సొమ్ములో పాలు పాకీలను మన్నించుకుని వ్యాపారస్థుని అస్తి హామీపెట్టి చూసి, అతడు కొనగల పొగాకును నిర్ణయించి దానికి పరిశేషంతో మాత్రమే పొగాకును కొనేటందుకు గుంటూరు మార్కెటింగ్ కంపెనీ రెడ్డి ప్రయత్నించడంలేదు.

అయితే కృత్రిమ విదేశాలనుంచి తెప్పించిన 'రీడయింగ్' యంత్రాన్ని ఉపయోగంలో పెట్టడానికీ, సరుకు నిలవ చేయడంవంటి ఇతర సౌకర్యాలు కలగజేయడానికీ భారత ప్రభుత్వం ఎవిధమయిన చర్యా తీసుకోలేదు.

అలాగా కొత్తగా మార్కెట్లు ఏర్పడుతూనే వున్నాయి. వాసవలస రైతులకూ, కుంటిలకూ ఇబ్బందులెక్కువగా వున్నాయి.

విదేశ మార్కెట్లలో పోటీలు

దీనికితోడు ఒకవంక అమెరికా మార్కెట్లు నన్నింటినీ లాగివేస్తూంది. రెండోవంక బ్రిటను మనకు పోటీగా ఇతరదేశాలలో ఉత్పత్తిని వృద్ధిపరచుకొనేటందుకు ప్రయత్నాలు చేస్తూంది. ఇవన్నీ చూస్తూకూడా కేంద్రప్రభుత్వం వూరుకుంటూంది. ఈ దేశ మనదేశంలోని ఉత్పత్తిదారులు, వర్తకులవద్దనై దేశం, విదేశాలలో ఆయుధేశం మన పొగాకు రకమూలు తొమ్మిది కోట్ల పౌనులు నిలవ వుండి పోయింది. ఒక్క మాటలో చెప్పాలంటే మన ఉత్పత్తిదారు, వ్యాపారస్థుడు ఆర్థికంగా కూలిపోయే స్థితికి వచ్చారు. రైతాంగం అప్పుల్లో మునిగిపోయి ముందు ఉత్పత్తి సాగించేటందుకు కావలసిన కొత్తరుణాలు కూడా పుట్టించలేకున్నాడు. ఎవరో ఒకళ్ళో, ఇద్దరో వర్తకులో, భూస్వాములో విదేశాల అగ్గువ వచ్చినంత మాత్రాన ఈ సమస్య పరిష్కారం కాబోదు.

ఇంకా, 1948 వ సంవత్సరపు పొగాకు ఎక్సైజు చట్టం మూలంగా పొగాకు ఉత్పత్తిదారులకు, వ్యాపారులకు, ఉపయోగించే ప్రజలకు ఎన్నెన్నో కష్టాలు ఏర్పడ్డాయని చెప్పక తప్పదు. పొగాకు పేరన్నున్నదాన్ని, కాటు పొగాకు ఉత్పత్తిదారులు (వీలో చాలమంది చదువు ఎరగని వారే) ఎంతో తిప్పలులో కూడిన శిక్షార్థాలను క్రాయవలసి వస్తుంది. పేర్లలోగాని, పుగాకులవల కొట్లలోగాని పైసెన్సులు సంపాదించేటందుకై ఎంతో ఇబ్బంది పడవలసి వస్తుంది.

కర్జీయా పొగాకును ప్రజలు ఉపయోగించడంలేదనీ, అదంతా మన దేశంలోని 27 ఫ్యాక్టరీలలోనూ సిగరెట్లు తయారీకే వినియోగించబడుతూందనీ, ఆ కర్జీయా పొగాకు ఉత్పత్తికి

(మిగతా 4 వ పేజీలో)

మార్కెటింగ్ యార్డులపై తాత్కాలిక నిషేధం

కేంద్ర వాణిజ్యమంత్రి వద్ద వేయిమంది పొగాకు కార్మికుల డిమాండు

గుంటూరు, ఫిబ్రవరి 7

మార్కెటింగ్ యార్డులను తాత్కాలికంగా మూసివేయాలనే నినాదాలతో నేడు గుంటూరులో వేయిమంది పొగాకు కార్మికులు కేంద్ర మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారిగారి వద్దకు ఊరేగింపుతో వెళ్ళారు. మంత్రిగారు వారిని కలుసుకొని ధన్యవాదాలు సమర్పించి, వారి సమస్యలను సమగ్రంగా పరిశీలిస్తామని వాగ్దానం చేశారు.

నేడుదయం సుమారు 11.30 లకు తాడికొండ, పంబూరు, పొన్నూరు, కొప్పరావూరు, గుంటూరులకు చెందిన వేయిమంది పొగాకు కార్మికులు ఎర్ర జెండాలతో, మార్కెటింగ్ యార్డులను తాత్కాలికంగా నిషేధించాలనే నినాదాలతో పెద్ద ప్రదర్శనంగా టౌన్ హాలుకు వెళ్ళారు.

కార్మిక నాయకులు శ్రీ మల్లయ్యలింగం, వెంకయ్య, నాగయ్యగార్లు, జిల్లా రైతు సంఘాధ్యక్ష కార్యదర్శులు శ్రీ వాసిలాల గోపాలకృష్ణయ్య ఎమ్ ఎల్. ఏ, కొరటాల సత్యనారాయణగార్లు, పార్లమెంటు సభ్యులు శ్రీయుతులు ఎస్. వి. యల్. నరసింహం, కాసేటి మోహనరావు, చాపలపుడుగు రామయ్యచౌదరి, కడియాల గోపాలరావు, పి. వి. రాఘవస్వామి గార్లు, శాసనసభ్యులు శ్రీయుతులు కొల్లా వెంకయ్య, మాదాల నారాయణస్వామి, కరణం రంగారావు, గొరకపూడి జోసెఫ్‌గార్లు రాయిబారం పడిపోయిన జిల్లా రైతుసంఘం తరఫున పొగాకు ఉత్పత్తిదారుల వ్యాపారస్తుల మహాసభ (1953 జూన్ చిలకలూరిపేట)లో నున్నకోబడిన ప్రతినిధులు తరఫున ఒక మెమొరాండాన్ని కేంద్ర వాణిజ్య మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారిగారికి సమర్పించారు.

శ్రీకృష్ణమాచారిగారు మేడదిగివచ్చి కార్మికుల కష్టసుఖాలను అభినందనలు తెలిపి, వారి సమస్యలు తెలుసుకొంటున్నామనీ, వాని పరిష్కారానికై ఆలోచిస్తున్నామనీ హామీయిచ్చారు.

ప్రతినిధులు మెమొరాండమును మంత్రిగారికి వివరించారు.

శ్రీ కొరపాటి పట్టాభి రామయ్యగారి అరెస్టు

తాడేపల్లిగూడెం, ఫిబ్రవరి 6

శాసనసభ్యులు శ్రీ కొరపాటి పట్టాభి రామయ్యగారిపై ప్రభుత్వం పెట్టిన నడిపూడి కేసును తాడేపల్లిగూడెం ఫస్టుక్లాసుమేజస్ట్రేటు పర్చిన గోదావరిజిల్లా సెషన్సు కోర్టుకు పంపించారు. శ్రీ పట్టాభి రామయ్యగారిని పోలీసులు మూడు రోజుల క్రిందట అరెస్టు చేశారు. నడిపూడి కేసు సుదీర్ఘంగా ఈయనపై మోపిన అభియోగంపై సెషన్సు కోర్టులో విచారణ జరుగుతుంది.

దక్షిణ మలబారులో అఖిల భారత ఆయుర్వేద ప్రదర్శనము, డాక్టరు పొర్ధనారాయణ పండిట్ ప్రారంభిస్తారు.

అధికార పదవుల దుర్వినియోగం చేసే ఉద్యోగులపై చర్య

తీసుకోవలన్న అనధికార తీర్మానానికి పార్లమెంటులో ప్రథమ స్థానం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6

తమ అధికార పదవులను దుర్వినియోగపరచి స్వార్థానికి వినియోగించుకొంటూ, ప్రభుత్వ ప్రతిష్ఠను మంటగలిపే చర్యలలో పాల్గొనే ప్రభుత్వ ఉద్యోగులపై అతిశీఘ్రమైన శిక్షలు విధించాలని నిర్ధారణచేసే అనధికార తీర్మానానికి పార్లమెంటులో ప్రథమ స్థానం ఖరారయింది. ఈ తీర్మానం ప్రజాసభలో ఫిబ్రవరి 19 వ తేదీన చర్చకు వస్తుంది.

ఈ తీర్మానాని శ్రీ లలిత నారాయణమిశ్రా (కాంగ్రెసు బీహార్) ప్రతిపాదించారు.

'వికేంద్రీకరణ పద్ధతిని పంపాలన సాగించాలి'

రాష్ట్ర పంచాయితీల ప్రథమ మహాసభలో ఆహ్వాన సంఘాధ్యక్షుని అభ్యర్థన

నెల్లూరు; ఫిబ్రవరి 7

ప్రభుత్వంవారు పరోక్ష ఓటింగు పై ఎన్నుకోబడిన పంచాయితీకి, అధ్యక్షునికి వికేంద్రీకరణ పద్ధతిని గ్రామ పరిపాలనాధికారం అప్పగించాలని ఈ దినం నెల్లూరులో ప్రారంభమైన ఆంధ్రరాష్ట్ర పంచాయితీల మహాసభలో ఉపన్యసిస్తూ, ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ నరసింహదేవర సత్యనారాయణగారు విజ్ఞప్తి చేశారు.

నెల్లూరు పురమందిరంలో ఈదినం ఉదయం ఆంధ్రరాష్ట్ర పంచాయితీల ప్రథమ మహాసభ ప్రారంభమైంది.

రాష్ట్రం నలుమూలలనుండి 8,500 ప్రతినిధులు మహాసభకు హాజరయ్యారు. పురమందిరంలో స్థలం చాలక పోవడంచేత, సందర్శకులు ప్రతినిధులు, ప్రేక్షకుల బయట నిలబడవలసి వచ్చింది.

మహారాష్ట్ర జాతీయ గేయంతో సభా కార్యక్రమం ప్రారంభమైంది.

ఆహ్వానసంఘాధ్యక్షులు శ్రీ నరసింహదేవర సత్యనారాయణగారు ఉపన్యసిస్తూ, నేడు పంచాయితీలను ఎదుర్కొంటున్న అనేక విషమసమస్యలను సామరస్యపూర్వకంగా చర్చించి, గ్రామ సీమలను ఆరోగ్యవంతాలు, సౌభాగ్యవంతంగా అభివృద్ధికి తీసుకొని రావడానికి మహత్తర కృషి జరుగవలసి వుందని నుడివారు.

నూతన భారత రాజ్యాంగ విధానంలో గ్రామ పంచాయితీలకు స్థానం లేకుండా చేయబడినదనీ, అని అవసమర్థకం, అపవాదం, అనాదరణకు గురి అయినవని అన్నారు. గాంధీజీ భారత రాజ్యాంగ సౌధానికి పంచాయితీలను పునాదిగా చేయవలచారని, ఆనాడు మనకు ప్రవృత్తి ప్రకారం, గ్రామ పంచాయితీలు రాజ్యాంగ విధానంలో అతర్భాగాలుగా పరిణమించాలని కాంగ్రెసు కార్యదర్శులలో ఒకరైన శ్రీ అనన్యలాల్ మాట్లాడినారని తెలియజేశారు. ప్రజా ప్రభుత్వ పరిపాలనలో కేంద్రీకరణ పద్ధతి మారి వికేంద్రీకరణ పద్ధతి వైపునుండే క్రింద నిలకడగల మార్పురావాలనీ; పరోక్ష ఓటింగుపై ఎన్నుకోబడిన పంచాయితీ అధ్యక్షునికి వికేంద్రీకరణ పద్ధతిని గ్రామ పరిపాలనాధికారం అప్పగించాలని కోరారు. అప్పుడే గ్రామపంచాయితీల స్వతంత్ర రాజ్యాంగ పరిపాలన ఖచ్చితంగా నిరాటంకంగా జరుగుతుందని చెప్పారు.

1950 సం. పంచాయితీ శాసనంలో పుతలు, పోరంబోకులు, సామూహిక భూములు, చెరువులు, గ్రామ కమాదాయములు, పాటలు, గ్రామకంఠాలు, తచ్చిరకబడుతున్న గ్రామ పంచాయితీలకు సంక్రమింప జేయాలని స్పష్టంగా చెప్పబడినప్పటికి రెవిన్యూ అధికారుల తాఖీదులుమాత్రం కంసుకు వ్యతిరేకంగా వున్నదని తెలియజేశారు. పంచాయితీ చట్టం 71 వ సెక్షన్ ప్రకారం పంచాయితీ

(మిగతా 4 వ పేజీలో)

విజయ వారి

చంద్రహారం

ప్రతి ఆంధ్రుడు చూచి గర్వించదగిన చిత్రం...

నేడు విడుదల!

1954 ఫిబ్రవరి 8 సోమవారం
విజయ సంవత్సర
మాఘ శుద్ధ
పంచమి ప. 11-44
రేవతి రా. 6-47

విశాలాంధ్ర

8-2-54 సోమవారం

బంజరు భూముల సమస్య

ఆంధ్రదేశంలో అదనంగా సాగులోకి తేవడానికి వీలైన బంజర్లు ప్రభుత్వ లెక్కల ప్రకారమే 32 లక్షల యకరాలవరకు ఉన్నాయి. వీటిని పేద రైతులకు, వ్యవసాయ కూలీలకు పంచి పెట్టినట్లయితే, యిటు ఆహార సమస్యను పరిష్కరించడానికీ అటు గ్రామీణ ప్రజల దారిద్ర్యాన్ని తొలగించడానికీ కొంతవరకైనా అవకాశమేర్పడుతుంది.

కాని కాంగ్రెసు ప్రభుత్వం యిట్టి మార్గ మవలంబించడం లేదు.

రాష్ట్రంలోని మొత్తం బంజర్లలో కొంతభాగం మాత్రమే సాగులో ఉంది. అదైనా పేదల హక్కు భుక్తంలో లేదు. అధిక భాగాన్ని ప్రభుత్వం భూస్వాములకు, వారి అనుయాయులకు కాళ్ళరూపంలోను రాజకీయ బాధితులకు 'పారితోషికాల' రూపంలోనూ యిచ్చింది ఎన్నో సంవత్సరాలుగా కష్టించి సేద్యం చేసుకొంటున్న కూలిరైతులు భూమిని కాజేయడానికి వారు ప్రయత్నిస్తున్నారు. ఇందుకు ప్రభుత్వాధికారులు తోడ్పడుతున్నారు. ఈ విధానాన్ని వ్యతిరేకించే వారిమీద కేసులు బనాయింపబడుతున్నాయి. అనేక దౌర్జన్యచర్యలకు పూనుకొంటున్నారు.

గత సంవత్సరం ప్రభుత్వం జారీ చేసిన రెండు ఉత్తరువులు యీపరిస్థితిని మరింత విషమింపజేశాయి. నం. 615 జి. ఓ. ప్రకారం పేదల ఆక్రమణక్రింద ఉన్న భూమికి మార్కెట్టు విలువ చెల్లించాలనీ, లేకుంటే ఆ భూమిని వేలం వేయాలనీ నిర్దేశిస్తోంది రెవెన్యూ డిపార్టుమెంటు జారీ చేసిన నెం. 1508 ఉత్తరువు ప్రకారం రాజకీయ బాధితులకీయబడిన భూమిమీద కొంత ధనం ఖర్చుచేయబడి వుంటే, అదివారికే దెందాలట.

ఈ విధంగా ప్రభుత్వం బంజరు భూముల విషయంలో భూస్వాములపక్షం అవలంబిస్తూ నిరుపేదలైన కూలీలకు, పేద రైతులకు అన్యాయం చేస్తోంది. ఈ సమస్యపై అనేక గ్రామాలలో ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

ఈ మధ్య ఆంధ్రదేశంలోని పలుప్రాంతాల్లో జరిగిన బంజరు మహాసభలే యిందుకు తార్కాణం. ప్రభుత్వం పైరెండు ఉత్తరువులను ఉపసంహరించుకొని, సాగుచేసుకొనే పేద ప్రజలకే పట్టాలివ్వాలని కోరుతూ తీర్మానాలు చేయబడ్డాయి.

ఈసందర్భంలోనే గుంటూరు జిల్లా బంజరు మహాసభ మొన్నటిరోజున జరిగింది. బంజర్ల విషయంలో ప్రభుత్వం అమలు జరపవలసిన కార్యక్రమాన్ని తీర్మానాలద్వారాను, మెమొరాండం రూపంలోను ప్రభుత్వ దృష్టికి తేబడింది.

వాటిని ఆంధ్ర ప్రభుత్వం పరిశీలించి, యింతవరకు తానను సరించిన విధానాన్ని మార్చుకోవలసియుంది.

1953 జూన్‌లో ఈ సమస్య ముద్రాసుశాసనసభలో చర్చకు వచ్చినప్పుడు రాజాజీ మంత్రివర్గం ప్రతిపక్ష సభ్యుల వ్యతిరేకతకు తట్టుకోలేక, ఆంధ్ర రాష్ట్రం విడిపోయే వరకు మార్కెటు రేటుకు వసూలు చేయడాన్ని ఆపుతామని వాగ్దానం చేసింది. ఆంధ్ర శాసనసభ 1954 జనవరిలో సమావేశమైనప్పుడు ప్రకాశం మంత్రివర్గం యీ సమస్యను సాకల్యముగా పరిష్కరిస్తామని వాగ్దానం చేసింది. రెండు వోట్లమెజారిటీతో రెవెన్యూ వద్దుపై బడ్జెటు ప్రతిపాదనను నెగ్గించుకో గలిగింది. తర్వాత మంత్రివర్గ ఉపసంఘం ఒకటి నియమింపబడింది.

ఈ విధంగా, ఆంధ్ర ప్రభుత్వము ఎలాగైనా యీ సమస్యను వాయిదా వేయడానికి ప్రయత్నిస్తూ, మరోవైపు సాగుచేసుకొనే రైతులమీద, వ్యవసాయ కూలీలమీద నిర్బంధవిధానం అమలుజరుపుతోంది.

ప్రభుత్వం తన ప్రజా వ్యతిరేక విధానాన్ని విడుచుకొనక పోతే, తీవ్ర పరిణామాలకు దారి తీయవచ్చునని హెచ్చరిస్తున్నాం.

ఆంధ్ర ప్రభుత్వం నియమించిన ఉపసంఘం తన పరిశీలనను సాధ్యమైనంత త్వరలో పూర్తి చేసి, ప్రభుత్వానికి ఖచ్చితమైన సిఫారసులు చేయాలి. సాగుకు లాయకైన బంజర్లన్నిటినీ పేద రైతులకు, వ్యవసాయకూలీలకు పంచిపెట్టడంద్వారా ఆహారోత్పత్తిని పెంచాలి. ప్రస్తుతం రైతు కూలీలు సాగుచేసుకొంటున్న భూమిని వారి పేరనే పట్టాలకివ్వాలి. భూస్వాములకు, వారి అనుయాయులకు కాళ్లు పేరుతో యివ్వబడిన బంజర్లను పేదలకివ్వాలి.

ఇట్టి కార్యక్రమాన్ని అమలు జరపడంద్వారానే బంజర్ల సమస్యను ప్రజారంజకమైన పద్ధతిలో పరిష్కరించడం సాధ్యమవుతుంది. వచ్చే ఆంధ్ర శాసనసభలో యిట్టి నిర్ణయాలను తీసుకుంటారని ఆశిస్తున్నాం.

పొగాకు పరిశ్రమ

కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖా మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి పొగాకు నిల్వల పరిశీలనకు గుంటూరు వచ్చారు.

కోట్లకొలది విలువ చేసే వర్జీనియా పొగాకు నిల్వవుండి పోయి ఉత్పత్తిదారులు, వర్తకులు, కార్మికులు గత రెండు సంవత్సరాలుగా కిందుమీదవుతూ విపత్కర పరిస్థితుల నెదుర్కొంటున్నా, ఈ సమస్యను పరిష్కారానికి కేంద్రం ఇంతవరకు ఖచ్చితమైన చర్య ఏదీ తీసుకోలేకపోయింది.

పొగాకు పరిశ్రమ యావత్తూ ఈవిధంగా స్థంభించి పోవడానికి కారణం ఏమిటి?

మనదేశంలో సిగరెట్ ఫ్యాక్టరీలు 27 వున్నాయి. ఏటా వీటికి కావలసింది 40 – 50 వేల వుట్లు పొగాకు మాత్రమే. దేశంలో మిగిలిన ప్రాంతాల సంగతి అటుంచి ఆంధ్రదేశంలో ఏటా 2 లక్షల వుట్లు పొగాకు ఉత్పత్తి అవుతోంది. అంటే యీ సరుకులో చాలా ఎక్కువభాగం అంతర్జాతీయ మార్కెట్లోకి పోవలసిందే.

ఏటా దరిదాపు 34 కోట్లు పొగాకుమీద ప్రభుత్వానికి రికి గుంటూరులో జిల్లా రైతు సంఘం, పొగాకు కార్మిక సంఘం, వివిధ ప్రజా సంస్థలు, సభలు అందజేసిన సూచనలను జాగ్రత్తగా పరిశీలించాలి.

వెంటనే పొగాకు విడుదలకు కేంద్ర ప్రభుత్వం స్వయంగా బాధ్యత వహించాలి. విదేశ మార్కెటింగ్ ఏర్పాట్లుచేసి సరియైన ధరలురాబట్టాలి. పొగాకు పరిశ్రమపైన, ఎగుమతివ్యాపారంపైన ప్రస్తుతం ఉన్న బ్రిటిష్ కంపెనీల గుత్తాధికారాన్ని అరికట్టాలి. దేశంలో సిగరెట్ పరిశ్రమను అభివృద్ధి చేయాలి.

రాబడి లభించుతున్నదంటే, పొగాకు పరిశ్రమకు దేశంలో ఎంత ప్రముఖస్థానం ఉందో అర్థమవుతుంది.

కాని ఈ పరిశ్రమ అంతా బ్రిటిషు పెట్టుబడిదారులైన ఐ. ఎల్. టి. డి. మొదలైన కంపెనీల చేతులలో ఉంది. పొగాకు ధరల నిర్ణయం, ఎగుమతి వ్యాపారం అంతా ఈ కంపెనీల గుత్త అధికారం క్రిందనే ఉన్నాయి.

ఈ విదేశకంపెనీలు నిర్ణయించినదేధర; ఈకంపెనీలుకొంటేనే విడుదల; ఈకంపెనీలు పైకి ఎగుమతి చేస్తేనే పొగాకు నిల్వలకు విముక్తి. ఈ రకమైన గుత్తాధికారం ఐ. ఎల్. టి. డి. మొదలగు కంపెనీలకు ఉండటమే నేడింత తీవ్రపరిస్థితి ఏర్పడటానికి మూల కారణం.

గత రెండు మూడు సంవత్సరాలుగ ఆంధ్రలోని పొగాకు ఉత్పత్తిదారులు, వర్తకులు, ఐ. యల్. టి. డి. తదితర విదేశ కంపెనీల గుత్తఅధికారం అరికట్టవలసిందని, కేంద్ర మే స్వయంగా విదేశీ ఎగుమతి సౌకర్యాలు కలిగించవలసిందని, తక్కువ గ్రేడ్ల పొగాకు కొనే చైనా, రష్యా, తూర్పు యూరప్, జపాన్ మొదలైన దేశాలతో సరాసరి వ్యాపారావకాశాలు కల్గించ వలసిందని ఆందోళన చేస్తూ వచ్చారు. కేంద్ర ప్రభుత్వం ఇంత వరకు ఈ సమస్యా పరిష్కారానికి ఖచ్చితమైన చర్య ఏదీ తీసుకోలేదు.

దేశీయ పరిశ్రమల క్షేమానికి విరుద్ధంగా బ్రిటిషు పెట్టుబడిదారుల గుత్తాధికారాన్ని నెపమూ ప్రభుత్వం కాపాడుతూండటమే ఇందుకు కారణం.

భారతదేశ ఆర్థిక వ్యవస్థ, భారతదేశ ఎగుమతి వ్యాపారం నేటికీ బ్రిటిషు పెట్టుబడిదారుల ఆధిపత్యంక్రిందనే ఉందని, ఇది దేశాభివృద్ధిని నాశనంచేస్తోందని పొగాకు పరిశ్రమలో నేడు సంభవించిన తీవ్ర దుస్థితి ఋజువు చేస్తోంది.

లేని పక్షంలో, రెండు సంవత్సరాలుగ పొగాకు ఉత్పత్తిదారులు తీవ్రాందోళనచేస్తుంటే కేంద్ర వాణిజ్య పరిశ్రమల శాఖా మంత్రిగారు ఇంతవరకు సానుభూతి వేయడానికి కారణా లేమిటి? అన్ని గ్రేడ్లకు కనీస ధరలు ఎందుకు నిర్ణయించరు? నిర్ణయించడానికి గల అభ్యంతరా లేమిటి? తూర్పు దేశాలలో మనపొగాకుకు ఎంతో డిమాండ్ ఉన్నప్పటికి సరాసరి వ్యాపారావకాశాలు ఎందుకు కలిగించలేదు?

గుంటూరుజిల్లాలో మార్కెటింగు యార్డు వేలంపాట పద్ధతిని అమలు చేసినపుడు ఐ.ఎల్.టి. డి. కంపెనీకూడా అందరి వర్తకులతో సమానంగా ఖరీదు చేయకుండా నిరాకరించితే ప్రభుత్వం ఏమిచేసింది? ఇందువలన ఒకవైపున పొగాకు నిల్వపడటం, రెండవవైపున వేలాది పొగాకు కూలీలు నిరుద్యోగులై అలమటించటం జరుగుతున్నా ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

అందుచేత ఇప్పటికైనా పొగాకు పరిశ్రమ ఎదుర్కొన్న ఈ సమస్యల పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం ఖచ్చితమైన చర్యలు తీసుకోవాలి.

కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖా మంత్రి శ్రీ కృష్ణమాచారి గుంటూరులో జిల్లా రైతు సంఘం, పొగాకు కార్మిక సంఘం, వివిధ ప్రజా సంస్థలు, సభలు అందజేసిన సూచనలను జాగ్రత్తగా పరిశీలించాలి.

వెంటనే పొగాకు విడుదలకు కేంద్ర ప్రభుత్వం స్వయంగా బాధ్యత వహించాలి. విదేశ మార్కెటింగ్ ఏర్పాట్లుచేసి సరియైన ధరలురాబట్టాలి. పొగాకు పరిశ్రమపైన, ఎగుమతివ్యాపారంపైన ప్రస్తుతం ఉన్న బ్రిటిష్ కంపెనీల గుత్తాధికారాన్ని అరికట్టాలి. దేశంలో సిగరెట్ పరిశ్రమను అభివృద్ధి చేయాలి.

కాంగ్రెసుకు సవాలుగా ప్రజాతంత్ర సంఘటన

పెప్సూ రాష్ట్ర ఎన్నికల్లో నిర్మించబడిన ఐక్యసంస్థపై పోలిట్ బ్యూరో తీర్మానం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5

పెప్సు రాష్ట్రంలో కాంగ్రెసుకూ, సంస్థానాధిపతుల దుష్పరిపాలనకు వ్యతిరేకంగా వచ్చే ఎన్నికల్లో పోరాడేందుకు సాంజమోర్చా అనేపేరుతో ప్రజాతంత్ర సంఘటన ఏర్పడటం ఒక ముఖ్యఘటనగా భారతకమ్యూనిస్టుపార్టీ పోలిట్‌బ్యూరో పరిగణించుకొంది.

పెప్సు ఎన్నికలపై భారత కమ్యూనిస్టు పార్టీ పోలిట్‌బ్యూరో చేసిన తీర్మానం నేడు పత్రికలకు విడుదల చేయబడింది.

అందులో యిలా ఉంది:

కాంగ్రెసు కొన్ని నెలలపాటు నిరంతర పరిపాలనను నెలకొల్పి సాగించినప్పటికీ, ప్రజాతంత్రఉద్యమాన్నీ, వ్యవసాయ సంస్కరణలకోసం జరుగుతున్న ఆందోళనను అది అణచలేకపోయింది. రైతాంగంపైనా, ఇతర ప్రజాతంత్రశక్తులపై తీవ్రమైన నిర్బంధవిధానాన్ని సాగించినా కూడా విశ్వసనీయత తరువాత కాంగ్రెసు పార్టీ సంస్థానాధిపతులతోనూ, ప్రజలతో తీవ్రమైన ద్వేషించుకున్న భూస్వామిక వర్గాలతోనూ బహిరంగంగా జేరుకుపోవడానికి సిద్ధపడింది. నేడు జరుగబోతున్న ఎన్నికల్లో చాలా మంది కాంగ్రెసు సభ్యులు తీవ్ర అసమ్మతిని వెలిబుచ్చినప్పటికీ కాంగ్రెసు పార్టీ సంస్థానాధిపతులను భూస్వాములనే తన అభ్యర్థులుగా నిలపెట్టింది.

నిర్బంధ విధానం కొనసాగింపు

ఎన్నికల్లో సహితం ప్రభుత్వం తన నిర్బంధవిధానాన్ని యథాతథంగా కొనసాగించుతోంది. ప్రజాతంత్ర సంఘటనకు చెందిన ఇద్దరు అభ్యర్థులు డిటెన్షన్ చట్టంక్రింద జైళ్లో ప్రవేశపెట్టబడ్డారు. ఈ రకమైన ఎత్తుగడలతో కాంగ్రెసుపార్టీ ఎన్నికల్లో విజయం పొందాలని ఆశించుతోంది. ఈ సందర్భంలోనే మనోన్మాదులు రంగంలో ప్రవేశించడం అనేది ప్రధాన పరిణామం. పెప్సూ నెట్టి ప్రజల నిజమైన ప్రయోజనాలకు ఎలాంటి సంబంధంలేని కొన్ని తప్పుడు సమస్యలపై ప్రజాసామాన్యాన్ని చీల్చడానికి ప్రయత్నించి కాంగ్రెసు వారికి తోడ్పడుతున్నారు.

ఈ పరిస్థితులలో కాంగ్రెసుకు నిజమైన సవాలుగా నిలబడగలశక్తి రాష్ట్రంలోని ప్రజాతంత్ర పార్టీలు, గ్రూపులు, వ్యక్తులతో కూడిన ప్రజాతంత్ర సంఘటనే కావలసని పోలిట్‌బ్యూరో భావించుతోంది. ప్రజాతంత్ర సంఘటన అభ్యర్థులు పోటీ చేస్తున్న అన్ని నియోజక వర్గాల్లో ప్రజలు ఇతోధికంగా చేయూతనిస్తున్న సహాయ సహకారాలు పోలిట్ బ్యూరో తన హర్షాన్ని వెలిబుచ్చుతోంది.

ప్రజాతంత్ర సంఘటన అభ్యర్థులను హృదయపూర్వకంగా బలపరచి, కాంగ్రెసుకు చావు దెబ్బ కొట్టవలసిందిగా పెప్సు రాష్ట్రప్రజలకు పోలిట్ బ్యూరో విజ్ఞప్తి చేస్తోంది. ప్రజాతంత్ర సంఘటన విజయమే సామాన్య ప్రజల విజయం. (వి. వి)

సుందరపల్లి

రామచంద్రపురం పట్టణ రేంజి సీనియర్ డిప్యూటీ ఇన్స్పెక్టరు ఆత్మ్యాన జనవరి 31 న తేదీ, సుందరపల్లి బోర్డు ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, స్థానిక అధికారులు కలసి 130 అడుగుల ఎత్తు పొడవు, 10 అడుగుల వెడల్పుగల రోడ్డును నిర్మించారు. పనిచేయడానికి కావలసిన పరికరాలను గ్రామస్థులే ఇచ్చారు.

బికనీర్ ప్రజాందోళన

రాజస్థాన్ కమ్యూనిస్టు నాయకుడు వ్యాస్ అరెస్టు

బికనీర్, ఫిబ్రవరి 5

బికనీర్‌లో సాగుతున్న గోధుమ వ్యతిరేక ఉద్యమ సందర్భంలో రాజస్థాన్ కమ్యూనిస్టు నాయకుడు హెచ్. కె వ్యాస్, రాష్ట్ర మాజీ ఉపముఖ్యమంత్రి హరదత్త సింగ్ గారలను అరెస్టుచేయబడ్డారు.

తమపై నిన్న పోలీసులు విధించిన నిషేధాజ్ఞలను తిరస్కరించి ఉల్లంఘించి ఊరేగింపుకు నాయకత్వం వహించిన మీదట అరెస్టుజరిగింది. తమ నాయకుల అరెస్టుకు ఆపటానికి ప్రయత్నించిన పరుషంగా వాలంటీర్లను కూడా పోలీసులు అరెస్టుచేసారు.

ఈ ఉద్యమాన్ని గురించి తెలుపుతూ పోలీసులకు ఇచ్చుటకుపంపిన రాజస్థాన్ ప్రజాసోషలిస్టు నాయకుడు మదన్ లాల్ లగడ్ ఇలా అన్నాడు.

"ఇది ఒక ప్రజాఉద్యమం. కేవలం కమ్యూనిస్టు ఉద్యమంగా దీనిని బ్రాండ్ చేయటం వ్యతిరేకుల దుష్ప్రచారం తప్ప మరేమీ కాదు. ఉద్యమం చాలా ఉచ్ఛస్థాయిలో నడుస్తున్నది. అని ఆయన తెలియజేశాడు.

ఈ ఉద్యమ సందర్భంలో నిరక్షరాస్యులు వారిని బండ్లు నడ్డం చాడు.

కేంద్ర ఉక్కు కర్మాగారం

ఈ నెలలోనే స్థలనిర్ణయ సంభవం

నాగపూర్, ఫిబ్రవరి 5

కేంద్ర ఉక్కు కర్మాగారాన్ని ఏ ప్రాంతంలో స్థాపించే విషయంలో అంతిమ నిర్ణయం ఈ నెలలోనే జరుగుతుందని కేంద్రఉత్పత్తిశాఖామంత్రి శ్రీ కె. సి. రెడ్డి ఇక్కడ ఒక సందర్భంలో ప్రకటిస్తూ నేడు తెలియజేశాడు. ఆయన ఇంకా ఇలాఅన్నాడు:

"మొత్తం దేశ ప్రయోజనాల దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకోబడుతుంది. అన్ని రాష్ట్రాల తరఫు వాదనలు వినటానికి నేను సిద్ధంగా ఉన్నాను"

"ఇది మన అల్లవ కర్మాగారం ఐదవ కర్మాగార స్థాపన విషయమై రెండవ పంచవర్ష ప్రణాళికలో చర్చించబడుతుంది. జర్మనీ నిపుణులు ఈ కర్మాగారాన్ని ఎక్కడ స్థాపించవలె నే విషయమై కొన్ని సూచనలు చేసారు. కాని అంతిమ నిర్ణయాధికారం భారత ప్రభుత్వానిది" అని శ్రీ రెడ్డి తెలియజేసాడు.

ఈ సందర్భంలో ముఖ్య ప్రదేశాలైన వీలైన ప్రాంతాలు యొక్క సౌకర్యాలను గురించి రాష్ట్ర మంత్రులతో శ్రీ రెడ్డి చర్చిస్తున్నారు.

ఢిల్లీలో గవర్నర్ల రాజప్రముఖుల సభ

ఫిబ్రవరి 27 న గవర్నరు శ్రీ త్రివేదీ పదవీస్వీకారం

కర్నూలు, ఫిబ్రవరి 6

మార్చి ఒకటి రెండు తారీఖులలో ఢిల్లీలో జరుగనున్న గవర్నర్ల రాజప్రముఖుల సభలో పాల్గొనే నిమిత్తం ఆంధ్ర గవర్నరు శ్రీ నందలాల్ త్రివేదీ ఫిబ్రవరి 27 న తేదీన ఇక్కడ నుండి బయలుదేరుతున్నారు.

కర్నూలు జిల్లా కలెక్టర్ పదవీన్యాయబోర్డు సభ్యులు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లను ఫిబ్రవరి 196 తేదీన కర్నూలులో సమావేశ పరుచుతున్నారు వీరు జిల్లా పరిపాలనా వ్యవహారాలను గురించి సూచనలు చేస్తారని చీఫ్ సెక్రటరీ పుల్లారెడ్డిగారు నేడు పత్రికలవారి కొకరు తెలిపారు.

పాక్ అమెరికా సైనికసంధికి విరసన

ఫిబ్రవరి 14 న సభలు

జరపమని తమిళ కమ్యూనిస్టు కమిటీ పిలుపు

మద్రాసు, ఫిబ్రవరి 6

పాక్ అమెరికా సైనిక సంధికి నిరసనగా ఫిబ్రవరి 14 న సభలు ఊరేగింపులు జరపవలసిందిగా తమిళనాడు రాష్ట్ర కమ్యూనిస్టు కమిటీ ఒక పిలుపు నిచ్చింది.

రాజకీయ విభేదాలను దూరంగా ఉంచి, మద్రాసు రాష్ట్రంలోని ప్రజలందరు, అమెరికా యుద్ధోన్మాద చర్యలకు వ్యతిరేకంగా ఆందోళన సాగించవలెనని తమిళనాడు కమిటీ తన ప్రకటనలో విజ్ఞప్తి చేసింది.

బ్రిటిష్ వర్తకులతో సోవియట్ వర్తక ఒడంబడిక

మాస్కో, ఫిబ్రవరి 4

కడ బ్రిటిష్ నౌకా నిర్మాత సంస్థ సోవియటు ప్రభుత్వంతో ఒక వర్తక ఒడంబడిక చేసుకొన్నారు. సోవియటు ప్రభుత్వానికి 20 జాలరి నౌకలను నిర్మించడానికి అంగీకరించారు. 60 లక్షల పౌండులకు పైగా వీటి ఖరీదుంటుంది.

అయిదు నౌకల సుప్రసిద్ధుల తయారీకి ఈ ఒడంబడిక జరిగిందని బ్రూక్ మెరీన్ లిమిటెడ్ అధ్యక్షుడు డానెస్ తెలియజేశాడు. ఇంత పెద్ద కంట్రాక్టు ఏనాడూ నిర్మాణ సంస్థకూ ఆదేశం యివలేదని ఇతడు అన్నాడు.

ఈ లోగా యార్క్‌షైర్, లాంకషైర్ ఫ్యాక్టరీలు సోవియటుకు లెక్స్ టైల్ యంత్రాలను సప్లయి చేయడానికి బ్రిటిషు యజమానులు సోవియటుతో ఒక ఒడంబడిక చేసుకొన్నాయి 12½ లక్షల పౌండుల విలువగల వర్తకం ఈ ఒడంబడికవల్ల జరుగుతుంది. యార్క్‌షైర్, లాంకషైర్‌లకు చెందిన బ్రిటిషు వర్తకులు 12 మంది ఇదివరలోనే వారాలు పర్మిట్ చిన పిదప ఈ ఒడంబడిక చేసుకొన్నారు. 1954 రెండవ అర్ధభాగంలో సోవియటును ఈ యంత్రాలు పంపడం ప్రారంభిస్తారు.

యూరప్ సైన్య నిర్మాణసంధి

హాలెండ్ ధృవీకరణ

హేగ్, ఫిబ్రవరి 5

యూరప్ సైన్య నిర్మాణ సంధిని హాలెండ్ నేడు ధృవపరచింది. ఈసంధి చేసుకున్న ఆరు దేశాలలో ధృవపరచిన మొదటి దేశం ఇదే.

డచ్ పార్లమెంటు జనవరి 20 న తేదీనే ఈ సంధిని ధృవ పరచుతూ చట్టం చేసింది. కాని ప్రభుత్వం నేడు ప్రకటించింది. ఇది రేపటినుండి అమలులోకి వస్తుంది.

1952 మే 9 న తేదీన పారిస్‌లో ఈ సంధి పత్రంపై ఫ్రాన్సు, ఇటలీ, పశ్చిమ జర్మనీ, బెల్జియం, హాలెండ్, లక్సెంబర్గులు సంతకాలు చేశాయి.

విశ్వవిద్యాలయాల్లో వ్యవహారిక భాష

ప్రవేశపెట్టాలని గుంటూరు విద్యార్థిసభలో శ్రీ జంధ్యాలపాపయ్యశాస్త్రిగారి అభిభాషణ

గుంటూరు, ఫిబ్రవరి 6

విశ్వవిద్యాలయాల్లో వ్యవహారిక భాష ప్రవేశపెట్టడం అత్యవసరమని సుప్రసిద్ధ రచయితలు శ్రీ జంధ్యాల పాపయ్యశాస్త్రిగారు మొన్న జరిగిన గుంటూరు పట్టణ విద్యార్థి మహాసభలో ప్రసంగించుతూ అన్నారు.

బౌద్ధమఠంలో జరిగిన ఈ మహాసభకు పట్టణంలోని వివిధ విద్యాసంస్థల నుండి ప్రతినిధులు విచ్చేసారు. శ్రీ రంజిత్ జాయిస్‌గారు విద్యార్థి జండా ప్రతిష్ఠించారు. మహాసభాధ్యక్షవర్గంగా శ్రీ సంబూరి జగన్నాథరావు, శ్రీ సి. హెచ్. ఆంజనేయులు, శ్రీ సి. వేణుగోపాల కృష్ణమూర్తి గార్లు ఎన్నుకోబడ్డారు.

మహాసభ ప్రారంభించుతూ శ్రీ పాపయ్యశాస్త్రిగారిలా అన్నారు:

నేటి విద్యావిధానం విద్యార్థుల, వైజ్ఞానిక, సాంఘిక అభివృద్ధికి దోహదం చేసేదిగా లేదు. వివిధ దేశం అభివృద్ధిమైన శృంగార రసములను గురించి కూడా అధికంగా చెప్పవలసి వస్తున్నది. ఇట్టి విద్యావిధానాన్ని సంస్కరించవలసి వుంది. విద్యా సమస్యలు, విద్యార్థి సమస్యలు పరిష్కరించేవారు లేకపోవడం కన్పించుటలేదు. అందుచేత విద్యార్థులే ఐక్యంగా తమ సమస్యలను పరిష్కరించు కోవాలి. కనుక విద్యార్థి ఫెడరేషన్ కృషి చేయగలదని ఆశించుకున్నాను" అన్నారు.

ఆంధ్ర సాంఘిక విజ్ఞానాభివృద్ధికు ఉపయోగపడిన భారత వంటి యితిహాసాలను తెలుగించిన నన్నయ్య తిక్కనాదికవులనుద్దేశించుతూ, విశేషించి గురజాడ, జాషువాది శ్రీశ్రీలు ప్రజల ఉపయోగకరంగా కవిత్వగమనాన్ని మార్చివేయుట్లిచారని శ్రీ పాపయ్యశాస్త్రిగారన్నారు.

రాజకీయ పరిస్థితుల గురించి మాట్లాడుతూ యిలా అన్నారు.

నావ నట్టేట ముంచుతున్న నాయకులు

"సరయుగంలోకి ప్రస్థానించడానికి స్వతంత్ర నావలోకి మన కాంగ్రెసు నాయకులు మనల్ని ఎక్కించుకున్నారు. కాని నావను ప్రశాంతంగా నడపడం వారికి ఏదో అఖాతంలోకి నెట్టుకొచ్చారు. ఎవరి బాధ్యతలు వారు మరిచారు. నావ నట్టేట మునిగే పరిస్థితిలో ఉంది. ఈ క్లిష్ట సమయంలో మనమంతా ముఖ్యంగా విద్యార్థులంతా జాగ్రత్తగా చుక్కాని పట్టవలసి ఉంది" అని అన్నారు.

తదనంతరం సభలో గుంటూరు ఎ. సి. కాలేజీలో యూనియన్ సెక్రటరీగా పనిచేస్తున్న సత్యనారాయణ మాట్లాడుతూ అఖిలభారత విద్యార్థి ఫెడరేషన్ కార్యదర్శి శ్రీ ఎస్. ఆర్. దాసరి తెలియజేశారు.

800 మందివైగా విద్యార్థులు హాజరైన ఈ సభకు స్థానిక విద్యార్థి ఫెడరేషన్ కార్యదర్శి శ్రీ ఏ. హనుమంతరావుగారు అధ్యక్షత వహించారు.

శ్రీ దాసరి దేశం మొత్తంపై పురోగమిస్తున్న విద్యార్థి ఉద్యమాన్ని సమీక్షించారు. కాంగ్రెసు ప్రభుత్వ పాయాములో విద్యావకాశాలు ఏవిధంగా సంకుచితమై పోయాయో వివరించారు. నవవైశాఖలో విద్యార్థులకు కల్గిన విద్యావకాశాలు, ఉద్యోగావకాశాలు వివరించారు.

"విద్యార్థి" నిధికి నర్సాపురంలో విరాళం

అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. ఆర్. దాసరిగారు నర్సాపురం పట్టణ సందర్భంలో స్థానిక కాలేజీ ఆవరణలో, కాలేజీ కమిటీ కార్యదర్శి శ్రీ యర్రమల్లి నారాయణమూర్తి బి. ఏ. బి. యల్. గారి అధ్యక్షతను బహిరంగ సభ జరిగింది.

సభలో శ్రీ దాసరిగారు ప్రస్తుత విద్యా విధానంలోని లోపములను – నేడు విద్యార్థులను – ఉపాధ్యాయులను ఎదుర్కొంటూన్న సమస్యలనూ వాటి పరిష్కారములకు విద్యార్థులు, ఉపాధ్యాయులు చేయవలసిన కృషి గురించి వివరించారు.

విద్యార్థులనుండి వచ్చిన ప్రశ్నలకు సమాధానం చెప్పిన తరువాత, అధ్యక్షుల నుండి పలువురిలో సభ ముగిసినది.

అంతకు ముందు విద్యార్థి ఫెడరేషన్ కార్యకర్తల సభలో స్థానిక విద్యార్థి ఫెడరేషన్‌కే విద్యార్థి పత్రికా నిధికిగాను రు 50 లు శ్రీ దాసరిగారికి సమర్పించబడినది.

మహాత్మా గాంధీ శతాబ్దిని ఇంగ్లీషులో వ్రాసి ప్రచురించిన అమెరికన్ పత్రికా రచయిత లూయిఫిషర్ బొంబాయి చేరుకున్నాడు.

గుంటూరుజిల్లా బంజరు సభ

(మొదటి పేజీ తరువాయి)

సత్యనారాయణగారు వివరించారు. సభవారు దానిని ఆమోదించారు.

అధ్యక్షులు తమ ఉపన్యాసంలో వ్యవసాయకూలీ, రైతు సంఘాలను మరింత బలీయంగా నిర్మించుకోవటం ద్వారానే పేదలు తమ హక్కుల్ని సాధించుకోగలరని విజ్ఞప్తిచేస్తూ సభను ముగించారు.

ఊరేగింపు - రాయబారం

500 మంది ప్రతినిధులు, కార్యవర్గ సభ్యులు పౌర మెటు సభ్యులు, జిల్లా రైతు కూలీ సంఘ నాయకులు అంగీకారాలు తీసుకొని నినాదాలిచ్చుకుంటూ ఊరేగింపుగా జిల్లా కలెక్టరుగారి వద్దకు రాయబారం వెళ్ళారు.

జిల్లా వ్యాప్తంగా 100 గ్రామాల నుండి 20000 మంది కాలాలతో వచ్చిన మెమొరాండమును, బంజరుసమస్యపై జిల్లాయజమాన్యులు కూలీ రైతుసంఘ కార్యకర్తలు అచ్చువేయించిన "బంజరుభూముల సమస్య – పరిష్కార మార్గాలు" అనే పుస్తకమును మహాసభ ఆమోదించిన మెమొరాండంను కలెక్టరుకు అందించారు. జిల్లా కలెక్టరు రాయబారం వచ్చిన ప్రతినిధులతోనూ నాయకులతోనూ చర్చించి సమాధానం ఇస్తారని శ్రీకొల్లా వెంకయ్యగారు కొన్ని ప్రధానాంశాలను కలెక్టరు దృష్టికి తీసుకువచ్చారు ప్రత్యేక పరిష్కార కమిటీలు వేసి బంజరు సంపదకానికి వెంటనే పూనుకోవాలని, యీ సందర్భంలో గ్రామాధికారులను పెట్టే యిబ్బందులన్నీ వారు చేసే వెకాలటీలను రద్దుచేయాలనీ కోరారు. భూస్వాములు, రాజకీయబాధితులు, గ్రామాధికారులు ఆక్రమించుకున్న భూములను వెంటనే పేదలకివ్వాలని ఆక్రమణదారులను పట్టాలు యివ్వాలనీ మార్కెటు ఫీరీరు వసూలు చేయాలనే ఆర్డరును రద్దుచేయాలనీ కోరారు. పేదలకు కన్పించుటలేదు. అందుచేత విద్యార్థులే ఐక్యంగా తమ సమస్యలను పరిష్కరించు కోవాలి. కనుక విద్యార్థి ఫెడరేషన్ కృషి చేయగలదని ఆశించుకున్నాను" అన్నారు.

ఆంధ్ర సాంఘిక విజ్ఞానాభివృద్ధికు ఉపయోగపడిన భారత వంటి యితిహాసాలను తెలుగించిన నన్నయ్య తిక్కనాదికవులనుద్దేశించుతూ, విశేషించి గురజాడ, జాషువాది శ్రీశ్రీలు ప్రజల ఉపయోగకరంగా కవిత్వగమనాన్ని మార్చివేయుట్లిచారని శ్రీ పాపయ్యశాస్త్రిగారన్నారు.

రాజకీయ పరిస్థితుల గురించి మాట్లాడుతూ యిలా అన్నారు.

నావ నట్టేట ముంచుతున్న నాయకులు

"సరయుగంలోకి ప్రస్థానించడానికి స్వతంత్ర నావలోకి మన కాంగ్రెసు నాయకులు మనల్ని ఎక్కించుకున్నారు. కాని నావను ప్రశాంతంగా నడపడం వారికి ఏదో అఖాతంలోకి నెట్టుకొచ్చారు. ఎవరి బాధ్యతలు వారు మరిచారు. నావ నట్టేట మునిగే పరిస్థితిలో ఉంది. ఈ క్లిష్ట సమయంలో మనమంతా ముఖ్యంగా విద్యార్థులంతా జాగ్రత్తగా చుక్కాని పట్టవలసి ఉంది"

పొగాకు కనీసధరలనిర్ణయం

ఉత్పత్తిదారులకు పరపతి సౌకర్యాలు

అవసరమని రాష్ట్ర పొగాకు ఉత్పత్తి దారుల మహాసభ అధ్యక్షుని సూచన

గుంటూరు, ఫిబ్రవరి 7

ప్రభుత్వం అన్ని రకాల పొగాకు కనీస ధరలను నిర్ణయించి పొగాకు ఉత్పత్తిదారులకు పరపతి సౌకర్యాలు కల్పించాలనివివరిస్తూ నేడుఇక్కడజరుగుతున్న ఆంధ్రరాష్ట్రపొగాకు ఉత్పత్తిదారుల మహాసభకు అధ్యక్షత వహించిన పార్లమెంటు సభ్యులు శ్రీ కొత్త రఘురామయ్యగారు సూచించారు.

అధ్యక్షులు తమ ఉపన్యాసం యిలా ప్రారంభించారు.

"గత మూడు సంవత్సరాలనుంచీ పంటలు చెడిపరలుతగ్గి పొగాకురైతులు చాలా కష్టనష్టాలకు లోనవుతున్నారు. సభలలో వర్షాలులేక గాలిపాటు కుదరక దిగుబడి తగ్గటమేగాక నాసిరకం పొగాకు తేలుతున్నది. అరకూడా ఖర్చుకాక రైతులవద్ద, వ్యాపారస్థుల దగ్గర నిలిచిపోయింది. తూరగం పొగాకుకు ఎప్పుడో అడ్డంతరంగా విదేశాలనుండి యేర్పడే గిరాకి మినహాయించి నికరమైన అమ్మకం మన్నకం లేకుండా పోయింది. దేనుగు దేశంలో పొగాకు పంట విరివిగా విస్తరించటానికి కాధ్యులైన మిత్రులు 'వెంకటాచలే' కంపెనీయైన ఎల్. టి. డి. రైతులదగ్గర ఉన్నత్తియైన యాకత్తు సరుకును కొనగోలుచేసే బాధ్యత నిర్వహించింది.

మేలిరకం పొగాకును ఏరుకొని పీలైనధరలకు స్వీకరించే కొద్దిపాటి మధ్యరకం నాసిరకం పొగాకు రకాలను చాలా తక్కువధరలకు కొనగోలుచేసుకొంటున్నది, సారవంతమైన తెలుగు నేలలోని నిగ్గుకలిగి పొగాకు పరిశ్రమదారులు సొమ్ము చేసుకున్నారు. గానీ: పొగాకు రైతులస్థితికి బాధ్యత వహించేవారు లేకపోయారు. ఎన్ని కష్టనష్టాలు కోర్చియైన ముందుముందు సొమ్ముచేసుకోవలసిన గంపెడాశతో రైతులు పట్టుదలగా పొగాకుపంట సేద్యమును అంటిపెట్టు కున్నారు. పొగాకు పరిశ్రమలో ఏర్పడిన స్తబ్ధతా మాంద్యాన్ని తొలగించే నిమిత్తం ఇటి స్థితులు నన్నింటిని సమీక్ష చేసుకోటానికి ఈ సమావేశం అత్యావశ్యకమూ ప్రయోజనకరమూ అని నా విశ్వాసం.

గుంటూరు జిల్లాలో నూటికి 60 వంతులు పంట

భారతదేశం పండించే మొత్తం పొగాకు పంటలో ఆంధ్ర దేశంలో నూటికి ముప్పయి ఒక్కపాళ్ళు పండుతుంది. ఆంధ్రదేశంలో పండించే పంటలో ఒక్క గుంటూరు జిల్లాలోనే నూటికి అరవైవంతులు పండుతుంది; పొగాకు పండించే ఇతర జిల్లాలలో ప్రధానమైనవి తూర్పు, పశ్చిమ గోదావరి, కృష్ణాజిల్లాలు.

ఆంధ్రదేశంలో 1952-53 సంవత్సరాలలో రైతులు 251000 ఎకరాలలో 164.4 మిలియన్ల పొగాకును పండించారు. అందులో 138000 ఎకరాలలో ఎనభై మిలియను పౌనులు పొగాకు వర్జీనియా పొగాకు, మిగిలిన యితర రకాలు.

ప్రభుత్వముచాన పూనుకొని పెద్ద యెత్తున కనీసం రెండు కోట్ల పెట్టుబడితో సైజు టుబాకో ఫైనాన్స్ కార్పొరేషన్ స్థాపించి తక్కువ వడ్డీతో రైతులకు వారి బ్యాంకు పొలం నష్టాల హామీపై అప్పులు యిచ్చే సౌకర్యం కల్గించాలి. ఈ సొమ్ము పొగ మొక్కలనేసి, స్యూరింగు సీజనులలో రెండు దఫాలుగా యిస్తే కొంగా ఆక్కరకు వస్తుంది, ఏటా పదహారు కోట్ల ఆదాయం పోందుతున్న కేంద్ర ప్రభుత్వం ఈ సరళమైన రెండు కోట్ల రూపాయలను అప్పులిచ్చే నిమిత్తం కేటాయించటం స్వల్ప సహాయంగానే పరిగణింపవచ్చు.

ప్రభుత్వం అమలు పరచగలిగి నట్లయితే వివిధ రకాల పొగాకుకు కనీస ధరల నిర్ణయం రైతులకు రక్షణ కలిగిస్తుంది. అందుకు ప్రభుత్వానికి సిగరెట్టు ఫ్యాక్టరీలమీద యాజమాన్యం ఉండాలి. ఎగుమతులపై కూడా వారు అధికారం తీసుకోవాలి. కాబట్టి, రుచికి, సువాసనకు ప్రత్యేక విశిష్టత పొందిన ఇండియా పొగాకుతో సిగరెట్లు విరివిగా మన దేశంలోనే ఉత్పత్తి చేసి పెద్ద యెత్తున విదేశాలకు పోటీ ధరలకు యెగుమతి చేయాలి. అందుకు పొగాకు పండించే తెలుగుదేశంలో సిగరెట్టు ఫ్యాక్టరీలు కొన్ని స్థాపించటానికి ప్రభుత్వం వ్యయంగా పూనుకోవటమేగాక ఎవరైన అందుకు ఉత్సాహపడుతున్న వారికి బాగా దోహద మివ్వాలి.

ప్రభుత్వం తోడ్పాటు అవసరం

కోఆపరేటివ్ కాటన్ సెల్లు మన రాష్ట్రం. అందుకు గ్రామాలలో పుణాములు. సహకారసంస్థలే అందుకు నిధానం. ఉత్పత్తిదారులే అందులో సభ్యులుగా ఉంటూ ఉత్పత్తి పని తనము, విక్రయాలలో బాధ్యత స్వీకరించి, నిజాయితీతో వ్యవహరించుకోగలిగితే వారు కోరికోరుకుంటూ అభివృద్ధిపొందటానికి అవకాశం ఉంటుంది. ప్రభుత్వం వారు ఇచ్చే అప్పులు స్వీకరించటానికి, తిరిగి వసూలుచేసి ఇవ్వటానికి, నిర్గయిన పద్ధతులలో వ్యవసాయ విధానాలను రూపొందించుకోటానికి, దళారుల చేతిలో చిక్కినష్టపడకుండా క్రమేణా సరళమును తాము కొని విడుదల చేసుకోటానికి ఈ సహకార సంస్థలు ఎంత దోహదపడుతుంది. ప్రభుత్వ యాజమాన్యాన నడిచే సిగరెట్టు ఫ్యాక్టరీలకు కావలసిన సరుకులు అమ్ముకోటానికి, ప్రభుత్వపరంగా విదేశాలకు ఎగుమతి అయ్యే పొగాకును సేకరించి పంపటానికి, ఈ పొగాకు రైతులు కూడా సంస్థగా వినియోగపడవచ్చు.

ఎన్నాయజు విధానం చాలకాలం క్రిందట అమలులోకి వచ్చినప్పటికీ రైతులందరూ యింకా పూర్తిగా అందులో చేరవలసియున్నారు. కొన్ని కొన్ని నియమాలు అవసరంగా వారికి అడ్డు సమయ కలిగిస్తున్నవి. కొంతమంది తెక్కలు పొరపాటు పడినందువల్ల కొందరు మునిగిపోయే భీతికి పాల్పడుతున్నారు. విక్రయం గాక తమకాలు నిలిచిపోయిన నాసిరకం పొగాకు నష్టపడి పోయినందువల్ల ఎన్నయిజు అభివృద్ధికి గురి అవుతున్నారు. ఎన్నయిజు అధికారులు రైతులవల్ల దురుద్దేశరహితంగా జరిగే పొరపాట్లను సహృదయభావంతో స్వీకరించి వారిని బాధలపాలుచేయక పోవటమే గాక కేంద్ర ప్రభుత్వం యిచ్చిన్నట్లు అమలు పరచిన అనుభవంతో ఎన్నయిజు చట్టంలో అవసరంగా పరిగణింపబడదగిన నియమాలు రద్దుచేసి ఉపయుక్తమైన సరళతలు చేయాలి. అందుకు అవసరమైన కమిటీని నియమించే తగు పరిశీలన చేయాలి.

కనీసధరల నిర్ణయం అవసరం

ప్రభుత్వం వెంటనే సరళ జారీగా కనీస ధరలు నిర్ణయించి మన దేశంలోని సిగరెట్టు ఫ్యాక్టరీలకు ఆ సరకులపైన ఎన్నయిజును మొదలా ఇవ్వకల హామీతో కొనగోలు చేయమని ఉత్తర్వు యివ్వటం అవసరం. నాసిరకం పొగాకును సిగరెట్టు తయారీకానికి పనికి మన సామాన్య ప్రజలకు అతి చౌకధరలకు సిగరెట్లుఅందచేయవచ్చు మన ప్రభుత్వం ఆ సిగరెట్టు పరిశ్రమకు కల్పించగల అభ్యర్థనలాను విజయవంతంగా క్రమపరిచి ప్రతిష్ఠ చేయాల్సిన్నట్లయితే నా పరిపూర్ణ విశ్వాసం.

మన కేంద్ర పారిశ్రామిక శాఖా మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారిగారు మన మహాసభను ప్రారంభించటానికి అంగీకరించటం మాకెంతో సంతోషం కలిగిస్తున్నది. ఇటీవల సమయంలో అతి చురుకుగా మన సమస్యపై జాగ్రత్త చూపటం సర్వులితాలు తప్పక కలగవని మనం ఆశించటానికి అవకాశం కలిగిస్తుంది. నన్ను ఈ మహాసభకు అధ్యక్షత వహించగోరిన ఆహ్వాన సంఘం వారికీ, తెలుగుపొగాకు రైతాంగానికీ సాహృదయపూర్వక కృతజ్ఞతాభివందనాలు. అటూ అధ్యక్షులు తమ ఉపన్యాసం ముగించారు.

ఆహ్వానసంఘాధ్యక్షోపన్యాసం

ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ జాగర్లమూడి చంద్రమౌళిగారు తమ ఉపన్యాసంలో యిలా వివరించారు.

ఆంధ్రరాష్ట్ర పొగాకు ఉత్పత్తి దారుల మహాసభకు ఆంధ్రదేశములోని వివిధ ప్రాంతములనుండి ప్రతినిధులుగా దయచేసిన మీ అందరికి ఆహ్వాన సంఘము స్వాగతమిస్తున్నది.

పొగాకు ఉత్పత్తిలోనూ, అమ్మకములోనూ ఏర్పడిన తీవ్రక్షోభ పరిస్థితులను నివారణలోకనంచేసి వాటి సమస్యా పరిష్కారం జాగురుకుండ ప్రభుత్వానికి నివేదించి, జాగాటికి దిగ్విజయమైయున్న రైతాంగాన్ని యీ దిగ్భ్రమము నుండి సమర్థవంతంగా యీ మహాసభను ప్రత్యేకముగా సమావేశ పరచుట జరిగింది.

గుంటూరు జిల్లా ప్రత్యేకత

ఈరోజు జరుగుచున్న మహాసభకు ప్రత్యేక ప్రాధాన్యత కలదు. మరియు గుంటూరులో యీ సభ జరుగుటకు కూడ యీ ప్రాముఖ్యతను పరిచిత హెచ్చుకలియుచున్నది. ఎందుకంటే భారతదేశీయ పొగాకును గుంటూరు పొగాకు తర్యాయపదముగా పిలుస్తారు. దేశము మొత్తములో ఉత్పత్తి అగుచున్న అన్నిరకముల పొగాకులో గుంటూరు ప్రాంతములో కనభాగము తంటుంది. మరియు విదేశాలకు ఎగుమతి అగుచున్న వర్జీనియా పొగాకు అందరకు గుంటూరు ప్రాంతం లోనిదే కేంద్రమగుట వలన ఈ సభకు ప్రత్యేకత కలదు. మరియు ఈ సభ ఆంధ్రదేశమంతటి పొగాకు రైతులకు ఉపయోగకరమగు నిర్ణయాలు తీసుకొనుటకు ఉపకరించగలదని నా విశ్వాసం.

పొగాకు ఉత్పత్తి మానడం ప్రమాదం

పొగాకు నిలువలుచూచి మాంద్య పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ఆహార సమస్యా పరిష్కారానికి తోడ్పడుటకుదన్ని సాగులో కొంతమంది అసలు పొగాకుపంటే కట్టిపెట్టాలని రైతులకు సూచిస్తున్నారు. కాని మన దేశంలో పాగకీల్చేవారికి విదేశాలమీద ఆధారపడవలసిన దుస్థితి కలిగించకుండా ఉండాలంటే మన పొగాకు పంటను విడదాడుకొనుటం వివేకవంతమైన పని కాదు సాలీనా పడిహేనుకోట్ల విదేశీ మారకం ఆర్జించే కేంద్ర ప్రభుత్వానికి పదహారుకోట్ల ఆదాయాన్ని చేకూర్చుతున్న ఈ పరిశ్రమను రక్షించుకొని దానిలోని లోపాలను తొలగించుకోవాలేగాని నిరుత్సాహపడి పొగాకు పంటను పూర్తిగా విడిచిపెట్టుకోవటం దేశానికి క్షేమకరంగాదు.

మన రైతు పండించే నాసిరకం పొగాకు ఎరువుకింద పట్టినైతుంన్నది. అపేక్ష తీరక అమ్మకంకొరకు విదేశాలకు పంపి చేతిరుకుమీద కేవుల మళ్ళీనూ లేదు. విదేశీ మారకాన్ని ఆర్జించుకోవటం దేశభక్తి లక్షణం. భారతదేశంలోని ఫ్యాక్టరీలవారు నాసిరకం పొగాకుమీద చాలా హెచ్చు మన్ను చెల్లించవలసి రావటం కల్ల గిట్టుబాటుగాక మేలిరకం పొగాకుకే విని యోగిస్తున్నారు. ప్రభుత్వం పొగాకుకు రూపాయలు ఖరీదు చేసే ఒకటో నంబరు మీద ఎతవన్నులు కూలాలు కోత్తన్నదో అంతేకన్నా పొగాకుకు అదనాలు ఆశ్చర్యకరమైన కేంద్రాలకు తీరం.

లక్షల మందికి పనులు

ఈనాడు వర్జీనియా పొగాకు ఉత్పత్తిలో దాదాపు 30 శాతం రైతు కుటుంబాలు నిమగ్నమైనవున్నాయి. కేవలం కూలీలుగుచేయటం కేవలం పుణ్యాలు అనాథలు వారి పిల్లలు మరి కొన్ని వేలాది మంది కార్మికులకు జీవనాధారమగుచున్నది. గ్రేడింగు, యిరవైకిలోలు కట్టుట, ఎగుమతికి సిద్ధపరచుట మొదలుగాగల పనులకు మరియు మార్కెటింగు పనులు చేయుచున్నారు. అలాగే పనులు కొన్నియైనను వారికి కుటుంబాలు, అధికారులలోనూ యీ పొగాకుపరిశ్రమ జీవనాధారమగుచు న్నది. కనుక దేశంలోని మొత్తం పొగాకు పరిశ్రమలో అంతేకన్నా పొగాకు పరిశ్రమలో అంతేకన్నా పొగాకు పరిశ్రమలో అంతేకన్నా

గుంటూరుజిల్లాలో 3 లక్షల ఎకరాలు బంజరుభూమి

లక్ష కుటుంబాలకు పంచి 4 లక్షల ప్రజకుజీవనోపాధికల్పించవచ్చు

గుంటూరుజిల్లా బంజరు మహాసభలో శ్రీ మోటూరు హనుమంతరావుగారి ఉద్ఘాటన

గుంటూరు, ఫిబ్రవరి 6

గుంటూరుజిల్లాలోనున్న మూడులక్షల ఎకరాలు బంజరు భూములను కుటుంబానికి సగటున 3 ఎకరాలు పేదలకు పంచి లక్ష కుటుంబాలకు జీవనోపాధి కల్పించవచ్చునంటూ ఈరోజు యిక్కడజరిగిన జిల్లాబంజరుమహాసభను ప్రారంభిస్తూ రాష్ట్ర కమ్యూనిస్టు నాయకులు, శాసన సభ్యులు శ్రీ మోటూరు హనుమంతరావుగారు ఉద్ఘాటించారు.

నేడు యిక్కడ గుంటూరుజిల్లా వ్యవసాయకూలీ సైనికసంఘం ఆధ్వర్యాన జిల్లాబంజరు మహాసభ జరిగింది. సభకు అన్ని తాలూకాలనుండి 500 మంది ప్రతినిధులు హాజరయ్యారు. శాసన సభ్యులు శ్రీ మోటూరు హనుమంతరావుగారు మహాసభను ప్రారంభించారు. పార్లమెంటు సభ్యులు, రాష్ట్ర వ్యవసాయకూలీ సంఘాధ్యక్షులు శ్రీ కాసేటి మోహనరావుగారు అధ్యక్షత వహించారు.

పార్లమెంటు సభ్యులు శ్రీ యస్. వి. యల్. నరసింహారావు, శాసన సభ్యులు శ్రీ కొల్లా వెంకయ్య, శ్రీ గొరిక పూడి జోసెఫ్, శ్రీ దర్శి లక్ష్మయ్య, శ్రీ మాదాల నారాయణస్వామి, శ్రీ కనుకర్తి మాకొండయ్య, శ్రీ పాలాల గోపాలకృష్ణయ్యగార్లు సభకు హాజరైనారు.

పార్లమెంటు సభ్యులు శ్రీ జాజాదాసు, శ్రీ పి. వి. రాఘవయ్యగార్లు సందేశాలు పంపించారు.

ఉపన్యాసాలు

శ్రీ హనుమంతరావుగారు సభను ప్రారంభిస్తూ యిలా అన్నారు:

భూస్వామ్య విధానం రద్దయితేనే గాని మనకేశ దరిద్రం తీరదు. అయితే కొంతకాలం అనుభవంలో కాంగ్రెసు అదని చేయలేదు. ఎన్నికల్లో అధికారాన్ని కాంగ్రెసును ఓడించి ఎర్రకూలను మీరంతా గెలిపించారు. గెలిచిన వాళ్ళంతా నిరాకరంగా నిలవక కాంగ్రెసుతో కలియబట్టి వాళ్ళకే అధికారం అయింది. అయినా కమ్యూనిస్టులమీద మనకోంతకంటి కలిసి భూస్వామ్య విధానం రద్దుకోసం ఆందోళన చేస్తూనే వచ్చాం.

బంజరు భూములు పంచాలని ఆందోళన

పూరికి చేపడుతున్న బంజరు భూములనే యివ్వనివాడు భూస్వామ్య విధానాన్ని ఏమి రద్దుచేస్తాడు. కనుక ఈ రెండు సంవత్సరాల్లో మీరు బలమైన ఆందోళనచేయటంతోటే మేమంతా శాసనసభలోనూ ఆంధ్ర శాసనసభలోను బంజరును పేదలకు పంచిపెడతానే ప్రధానంగా మంచాలనే సభ్యుడనే ప్రధానంగా తీసుకొని పోరాడుతూ వచ్చాం. మద్రాసు శాసనసభలో శ్రీ కొల్లా వెంకయ్యగారు బంజరు పంపకాన్ని గురించి ఒక తీర్మానం చర్చకుపెట్టారు. 18ఓట్ల తేడాతోనే అది ఓడిపోయింది.

ఆంధ్రశాసనసభలో ఈ భూపంపిణీ రణలకు సంబంధించి ఒక కోతతీర్మానం పెట్టాం. ప్రకటన కోటయ్య, పడింట్లి నరసింహారావుగార్లకంటే ఓట్లు, 2 తో అది ఓడిపోయింది. ఏమైన ఎట్టికీ మీరిచ్చిన బలంతో మేము పోరాడబట్టే బంజరు పంపకం విషయం యిప్పుడు తీవ్రంగా చర్చలో వున్నది. టెనెంటు సొసైటీలు అంక భూములకు అదనం కాలు యివ్వాలనే దుర్మార్గంగుంటే ప్రభుత్వం వెనక్కు తగ్గటం జరిగింది.

స్వార్థపరుల కబుర్లకు మోసపోవద్దు

బంజరు పంపకాన్ని గురించి ఏదో ఆలోచనలోవున్నట్టు తీరా ఏనిర్ణయం ప్రభుత్వం చేస్తుందో నమ్మటానికి వీలు లేదు. ఆగ్రాలో కాంగ్రెసు సభలో పేదలకు భూములివ్వాలని తీర్మానాన్ని ఉపపాదించిన సంజీవరెడ్డిగారే పేదలకు యివ్వవలసిన బంజరు అంతటినీ తుక్కం చేసుకొని పారేశారు. కోటిరెడ్డిగారు ఆసుబమవేశంలో భూస్వాములు ఎకరున్నారంటున్నారు బంజరు భూములు పేదలకిచ్చి, అప్పు పడుపాయం జాపి సాగుచేయిద్దామనే ఆలోచన లేకపోగా భాగ్యవంతులకిచ్చి ట్రాక్టర్లు పెట్టి దున్నిస్తారట జంత్రి తిమ్మారెడ్డిగారు. ఇటువంటి మనస్తత్వాలున్న మంత్రులను మనం అదమరచి వుంటే అన్యాయమే చేస్తారు. కనుక జాగ్రత్తగా వుండాలి.

మీ బలంమీదనే విజయం ఆధారపడ్డది. మీరు ఆక్రమించుకొని సేద్యం చేసుకుంటున్న భూమిని వదలబోకండి. గ్రామాధికారుల అన్యాయాన్ని రాజకీయ బాధితుల పెడదని, భూస్వాములు అఘాయిత్యాలనూ, పోలీసు నిర్బంధాన్ని అన్నిటినీ తట్టుకొని మీరు భూమిని అంటిపెట్టుకుంటేనే మేమంతా మీరుచేసేఆందోళనకు ఫలితమవుతుంది. అసెంబ్లీలో బంజరు పంపకానికి వ్యతిరేకంగా ఓటుచేసినవ్వి యిక్కడ టెనెంటు సొసైటీవారి సభపెట్టి వుద్ధరించే ఉపన్యాసాలిచ్చే ఆంధ్రాపెద్ద ప్రయోజనాలు వుంటుందని హెచ్చరించారు.

శ్రీ యస్. వి. యల్. నరసింహంగారు మాట్లాడుతూ దురదృష్టకరమైన బంజరు పోరాటం రాజకీయ బాధితులకు పేదలకు ముఖ్య పోరాటంగా మారిందన్నారు. పేదలకోసం మేమే త్యాగాలుచేసి జైళ్ళకు పోయారున్న వాళ్ళు యీ రోజు అక్రమంగా పేదల భూమికి పొలుపడటంతోనే ఈచిక్కు వచ్చిందన్నారు. వాళ్ళు గూడా పేద వాళ్ళే అయితే సలుగుతో పోటీ చూడవచ్చు నన్నారు. కొందరు తాము సొసైటీలను ఏర్పరచి స్వార్థ ప్రయోజనాలకు వినియోగించుకుంటున్నారు. ఆ విషయం పేదలకు తెలిపి పెట్టాడాలన్నారు.

శ్రీ కొల్లా వెంకయ్యగారు భూస్వాములు గ్రామాధికారులు, రాజకీయ బాధితులు మొదలైనవారి చేతులలో వున్న 40 వేల ఎకరాలను పేదలకు పంచే మార్గం చూడాలన్నారు. శ్రీ జాగర్లమూడి కృష్ణస్వామి చౌదరి, థారా గోపాలశాస్త్రి మొదలయిన భూస్వాములకు వందలకొద్దీ ఎకరాలను లీజుకు యిచ్చిన భూములన్నిటినీ వెంటనే ప్రభుత్వం స్వాధీనం చేసుకొని పేదలకు యివ్వాలన్నారు.

రాష్ట్ర రైతుసంఘ కార్యదర్శి శ్రీ పూలారెడ్డిగారు మాట్లాడుతూ రాష్ట్ర రైతుసంఘం పక్షాన పేదలకు పంచిపెట్టిన భూమిని పేదలకు స్వాధీనం చేయాలనే రైతుసంఘం పోరాడు తుందన్నారు.

శ్రీ దర్శి లక్ష్మయ్యగారు మాట్లాడుతూ పేదల్లో చీలికలు పెట్టటానికి భూస్వాములు స్వార్థపరులూ చేసే ప్రయత్నాలను భగ్నం చేయాలన్నారు.

తీర్మానాలు

బంజరు పోరంబోకు భూములు ఆక్రమణ సందర్భంలో పేదలపై పెట్టిన కేసులన్నీ ఉపసంహరించుకోవాలని జిల్లా కృష్ణసాయి కూలీ సంఘ కార్యదర్శి దోనే మోషేగారు తీర్మానం ప్రతిపాదించారు.

వ్యవసాయకూలీలపై నున్న అప్పుల బాధను తొలగించేందుకు మాణుటోరియం వెంటనే ప్రవేశపెట్టబడని శ్రీ గొరిగపూడి జోసెఫ్‌గారు ఒక తీర్మానాన్ని ప్రతిపాదించారు.

పోరంబోకులలో పేదలు ఆక్రమించుకున్న యిళ్ళస్థలాలను వారికే యివ్వాలని, శ్రీ శివారెడ్డిగారు ప్రతిపాదించారు.

4 వేలమంది యిళ్ళస్థలాలు లేక బాధపడుతున్న గుంటూరు పట్టణంలో పేదలకు స్థలాలు మాపాలని కోవ స్థానాలకు సంబంధించిన భూములన్నియి దుకు విని యోగించాలని శ్రీ దుర్గంగల రెడ్డి తిరపతయ్యగారు 2 తీర్మానం పెట్టారు.

తీర్మానాలన్నీ ఏకగ్రీవంగా ఆమోదించబడ్డాయి.

తరువాత జిల్లాకార్యదర్శి సమర్పించిన నివేదిక మీద చర్చ జరిగింది. తరువాత కార్యదర్శి సమాధానం చెప్పారు. ఆ తరువాత కొత్త కమిటీ ఎన్నికయింది.

(మిగతా రెండో పేజీలో)

బ్రిటిష్ పాలని చూడ్డానికి తొక్కిసలాట

రెండువేల మందికి గాయాలు

సిడ్నీ, ఫిబ్రవరి 5

ఈరోజు సిడ్నీ రేవుపట్టణంలో సిడ్నీ నోయరు ఇచ్చిన విందులో బ్రిటిష్ రాణి ఎలిజబెత్, తన భర్తతో వచ్చిన సందర్భంలో ఆమెను చూడడానికి ప్రజలు పోలెంపరిగా ఎగబడ్డారు. వారిని అదుపులో పెట్టడం పోలీసుల వశం కాలేదు. రాణీగారికి మూడూ, పనకారక్షణగా వెళ్ళిన పోలీసు మోటారుకార్లను వేగంగా, ప్రజలు రాణీగారును చుట్టుముట్టారు కూడా. స్త్రీలు కొందరు పిచ్చిగా కేకలు వేశారు.

ఈ తొక్కిడిలో కలిగిపోయి రెండు వేలకు పైగా గాయపడ్డారు. ఈ విధంగా ఎగబడడం ఆస్ట్రేలియా శాంతికతకు తలవంపులని కొన్ని పత్రికలు వ్రాసుకొచ్చాయి.

ఎలిజబెత్ న్యూజీలాండ్ వెళ్ళి నప్పుడు, ఆమెను చూడ్డానికి వస్తున్న జనంలో ఒకరైలు నదిలో కూలిపోయి, రెండు వందలకు పైగా చనిపోయారు.

జిల్లాబోర్డులు రద్దుకు కాంగ్రెసువర్గాల పాట్లు

విజయవాడ ఫిబ్రవరి 7

రేపు విజయవాడలో సమావేశమౌతున్న రాష్ట్ర కాంగ్రెసు కార్యవర్గం హుద్య నిషేధాన్ని రద్దుచేయవలసిందని ఆంధ్రమంత్రి వర్గానికి ఆదేశం యిస్తూ తీర్మానించగలదని తెలుస్తున్నది. కాంగ్రెసు కార్యవర్గ సమావేశంతో పాటు ఆంధ్రశాసన సభ కాంగ్రెసుపార్టీ సమావేశంకూడ జరుగుతుంది. ఆంధ్ర ప్రభుత్వం జిల్లాబోర్డులను రద్దుచేసి ఎన్నికల పెడదను తప్పించిందుకు కాంగ్రెసు వర్గాలవారు హర్షాన్ని బుచ్చుతున్నారు. జిల్లాబోర్డులను రద్దుచేసిన ప్రభుత్వ చర్యను సమర్థించుకూ పంచాయితీ రాజ్యం నెలకొల్పాలని కోరుతూ రేపు ఆంధ్ర కాంగ్రెసు కార్యవర్గ సమావేశం తీర్మానించగల దని అనుకుంటున్నారు.

రాజ్యసభకు ఖాళీ యేర్పడిన స్థానాలకు కాంగ్రెసు తరపున పోటీ చేసే అభ్యర్థులను నిర్ణయించుకోగలదు.

భారతదేశంతో కాశ్మీర్ సంపూర్ణ విలీనీకరణ

ఆమోదిస్తూ కాశ్మీర్ రాజ్యాంగ నిర్ణయసభ ఏకగ్రీవ తీర్మానం

జమ్మూ, ఫిబ్రవరి 6

కాశ్మీర్ రాజ్యాంగ నిర్ణయసభ నేటి సమావేశంలో భారతదేశంతో కాశ్మీర్ సంపూర్ణ సంలీనాన్ని, చట్టబద్ధంచేసే రెండు నివేదికలను ఏకగ్రీవంగా ఆమోదించింది.

రాజ్యాంగ మౌలికసూత్రాలకు సంబంధించిన నివేదికను, పౌరుల ప్రాథమిక హక్కులకు సంబంధించిన నివేదికను, రాజ్యాంగ నిర్ణయసభ నేడు ఆమోదించడముతో, భారత-కాశ్మీర్ సంలీనం చట్టరీత్యా సంపూర్తి అయింది.

మొత్తం 75 గురు సభ్యులలో 60 మంది హాజరైనారు. జి. యం. సాదిక్ అధ్యక్షత వహించారు. తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదించబడ్డదని ప్రకటించబడగానే సభ్యులు ఆనందంతో లేచి నిలబడి, దీర్ఘకాల ధ్వనులు చేశారు.

తన సవరణ ఆమోదించబడలేదన్న కారణంగా, అబ్దుల్ గనీ అను ఒక సభ్యుడు మాత్రం సభనుండి నిష్క్రమించారు. నివేదికలకు రెండు స్వల్ప సవరణలను మాత్రం సభవారు ఆమోదించారు. అంతటిలో సమావేశాన్ని ఫిబ్రవరి 11 వరకు వాయిదా వేస్తూ, జి. యం. సాదిక్ సభను ముగించారు.

బక్షీగులాం మహమ్మద్ ఉపన్యాసం

అంతకుముందు, ఈ నివేదికలను ఆమోదించవలసిందిగా కోరుతూ కాశ్మీర్ ప్రధాని బక్షీగులాం మహమ్మద్ ఈ క్రింది విధంగా ఉపన్యసించాడు:

"కాశ్మీర్ ప్రజల సాంఘిక ఆర్థిక రాజకీయ నిర్మాణాన్ని దృఢమైన పునాదులపై నిర్మించటానికి మనము కృషి చేస్తున్నాము. భారత ప్రజలతో మన్నిహిత సహకారంద్వారానే ఇది సాధ్యం కాగలదు.

"కాశ్మీర్ ఆర్థికంగా వ్యవసాయరంగంలో మనకు పూర్తి స్వాతంత్ర్యం ఉంది అయినప్పటికీ మనం ఎటూ తేలకుండా అనిశ్చితంగా ఉన్న సమస్యలను మనము నేడు శాశ్వతంగా పరిష్కరించుకున్నాము.

"ఈ ఉభయ నివేదికలు ఏకగ్రీవంగా ఆమోదించబడినవి. భారత దేశంతో కాశ్మీరును సంలీనంచేస్తూ 1947 అక్టోబరులో మనం నిర్ణయంచేసాము. ఆ నిర్ణయాన్ని నేడు మన చట్టబద్ధం చేసాము అంతకంటె విశేషమేమీ లేదు" అని గులాం మహమ్మద్ అన్నాడు. మాజీప్రధాని షేక్ అబ్దుల్లా మాజీమంత్రి మీర్ అస్లర్ బేగ్ భారత కాశ్మీర్ సంబంధాలను గురించి లోగడ చేసిన ఉపన్యాసాలను ఉదహరించి ఇలా అన్నాడు.

"ఆశయాలు కుదిర్చగా మొదట్లో చేసిన ఉపన్యాసాలకు, వెలిబుచ్చిన భావాలకు అనుగుణ్యంగానే నేడిక్కడ చర్య ఉంది. భారత కాశ్మీర్ రేపాలు కార్యత స్నేహానికి మనం పునాదివేశాము" అని బక్షీ గులాం మహమ్మద్ తన ప్రసంగం ముగించాడు.

మలయాలో బ్రిటిష్ కిరాతకత్వం

బాటసారులను కాల్చిచంపారు

మలక్కా, ఫిబ్రవరి 6

అబ్దుల్ వీక్ కాముత్ అనే ఒక మలయా పోలీసూ, అతని భార్యా, మూడు బిడ్డలూ అహ్మద్ అనే మరొకామె కలిసి, ఇక్కడికి ఇరవై మైళ్ళ దూరంలో వున్న జ్యాలాస్ రిజర్వ్ అడవి ప్రాంతంలో స్వంత పనిమీద పోతూంటే, బ్రిటిష్ సైనికులు వారిపై తుపాకులు పేల్చి, మొదటి ఇద్దరినీ చంపారు.

మలాయా పోలీసు మలక్కా కోర్టులో ఈ ఉదంతాన్ని వివరిస్తూ, బ్రిటిష్ సైనికులను చూడగానే కాముత్ పారిపోయి వస్తానని, అయినా లెక్క చేయకుండా వారు కాల్పులు సాగించారనీ తెలిపి ది.

కేంద్ర వాణిజ్య మంత్రికి గుంటూరులో మెమొరాండం

(మొదటి పేజీ తరువాయి)

ఎన్నికలు చట్టాన్ని అమలు జరపడానికై చేసే ప్రయత్నాలు పట్టి అనవసర ప్రయాసం అని "ఇండియన్ పెట్రోలియం బోర్డు కమిటీ" కార్యదర్శి శంతవారే చెప్పారు. ఆ విషయాలు అల్లావుండి కనీసం పరుకు నిలవలను గమనించి అయినా ఉత్పత్తిదారులు కొట్లకు హామీ తీసుకోవడం, నిర్వాహులపైనా నడపించడానికి కేంద్ర ప్రభుత్వం సిద్ధపడడంలేదు.

చిరకాల హామీలు నిల్వలను ఎరువుగా వాడేయ్యాలన్నా, తగలపెట్టేయ్యాలన్నా అనుమతి సంపాదించడానికి నెలలు పడుతూంది ఈ సంవత్సరంలో చిలకలూరిపేటలో 1958 జూలైలో జరిగిన గుంటూరు పొగాకు ఉత్పత్తిదారుల, వ్యాపారుల సభలో చేసిన తీర్మానాలను తమ దృష్టికి తెస్తున్నాము. వానిని తమకు ఆర్థికమంత్రి గారికి కూడా పంపడం జరిగింది. ఆ సందర్భంలో మూడు ఇన్సైడ్ కూలీలూ, తీసుకొన్న చర్యలూ ఉత్పత్తిదారులకీ వ్యాపారస్థులకీ కూడ సంతృప్తి కలిగించలేదని చెప్పబడినవి. వ్యాపార, వాణిజ్య శాఖలవారు పరిస్థితుల తీవ్రతను గ్రహించలేదు. ఉత్పత్తిదారులకు కావలసిన తమ జాల విషయమై రాష్ట్ర ప్రభుత్వంతో ఏవిధమైన ఏర్పాట్లూ చేయలేదు. ఉత్పత్తిదారుల సహకార సంఘాలను రిజిస్టరు చేయకోవడానికి వీళ్ళు కలిగించలేదు. పొగాకు హామీమీద బ్యాంకులు అప్పులు నివ్వడం లేదని చెప్పి సహకార సంఘాలను రిజిస్టరు చేయడం లేదు. ఎగుమతులు చేయడంలో గాని, సిగరెట్టు తయారీ విషయంలో గాని వ్యాపారులను, ఉత్పత్తిదారుల సహకార సంస్థలకు ఏ విధమయిన ప్రోత్సాహమూ కలిగించడం లేదు. పొగాకు గ్రేడ్లను నిర్ణయించడంలోనే అతలాకుతలం వుండేగా దానిని దాటివుచ్చి అటు విదేశీ వ్యాపారస్థులు ధరలు పడగొట్టడానికై తెస్తున్న వాదనలనే ఇటు ప్రభుత్వం కూడా తక్కువ తరగతి పొగాకు ఉత్పత్తిచేయడం సందర్భంలో కూడా తెస్తూంది.

ఎక్సయిజు పన్నులు రద్దు చేయాలి

వర్జీనియా పొగాకుమీద ఎక్సైజు పన్నును ఫ్యాక్టరీలవద్ద వసూలు చేయడానికి, ఉత్పత్తి దారుణ్ణీ, వర్తకుణ్ణీ అవసరపడు ఇబ్బందులనుంచి తప్పించడానికి అవకాశంవున్న కేంద్ర రెవెన్యూబోర్డువారు వర్జీనియా పొగాకుని ఎక్సయిజు చట్టపు పరిమితుల నుంచి మినహాయించడానికి ఏ విధమైన ఆలోచనా చేయడంలేదు. ఉత్పత్తిదారుల్లో కొద్దిమందిని మాత్రమే లెక్కలు అడుగుతున్నారని చెప్పడం నిజంకాదు.

పొగాకు అన్ని దేశాల్లోనూ పండదు. దానినుంచి మన ప్రభుత్వానికి పెద్ద ఆదాయం వస్తూంది. విదేశ నాణాలను దండిగా సంపాదిస్తూంది. ఈ విషయాలను గమనించి, ఈ సమస్యలో వున్న చిక్కులను అర్థంచేసుకొని, ప్రభుత్వం కట్టిగా ఆలోచించాలి సమస్యను ధోరణిలో పనిచేయ్యాలి పొగాకు ఉత్పత్తిదారులకు, వ్యాపారస్థులకు, విదేశీయోగదారులకు కలుగుతున్న కష్టాలను నివారించేందుకు దిగుమతి చర్యలను తీసుకోవాలి.

తక్షణ కర్తవ్యాలు

1. జపాను, వైజాగ్, హాంకాంగ్, ఆగ్నేయాసియాదేశాలు, మధ్యప్రాచ్య దేశాలు, రష్యా, మధ్య, తూర్పు యూరపు దేశాలు తర్యటించి అక్కడ మార్కెటింగు అవకాశాలను పరిశీలించేందుకై ఒక ప్రతినిధి వర్గాన్ని పంపాలి. దానిలో ఉత్పత్తిదారులు, వ్యాపారస్థులు, ప్రభుత్వ ప్రతినిధులుండాలి.

2. రష్యాతోనూ, మరికొన్ని దేశాలతోనూ చేసుకొన్న వ్యాపారపు ఒడంబడికలలో పొంతన ఎగుమతిచేసే సరుకులు పొగాకును చేర్చారు. ఆదేశాలతో ఏర్పాట్లు చేసుకొని, మందున్న చిన్నవ్యాపారస్థులద్దా, చిన్నఉత్పత్తిదారులద్దా వున్న సరుకును విడుదల చేసేటట్టుగా శ్రద్ధ తీసుకోవాలి.

3. పన్ను మార్పిడి పద్ధతిపై వ్యాపారస్థులు పొగాకును పంపడానికి ఏర్పాట్లు చేసుకొనివుంటే వారికి అవసరమైన లైసెన్సులు వెంటనే యివ్వాలి. వారు దిగుమతిచేసే సరుకుల విషయంలో రక్షణ యివ్వాలి.

4. సిగరెట్ పరిశ్రమకు మనదేశీయులు నడిపేట్లు చూసి, వారికి పోత్సాహం కలిగించాలి. వారికి కావలసిన ధనం, సాంకేతిక సహాయం ఏర్పాటు చెయ్యాలి.

5. భారతీయ వ్యాపారానికి అవసరంగా గ్రేడ్ల నిర్ణయాన్ని సవరించాలి.

6. ఉత్పత్తిదారులకు, వ్యాపారులకు అప్పునివ్వేటట్టు, సహకార సంఘాలకు, సహాయపడేటట్టు కేంద్ర ఎక్సైజు పన్నులోంచి కొంత భాగాన్ని కేటాయించాలి.

7. పొగాకు ఉత్పత్తిశాఖల సహకార సంఘాల్ని రిజిస్టరు చేసుకోవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వానికి ఉద్బోధ ఇవ్వాలి పొగాకుమీద అప్పు లివ్వడానికి బ్యాంకులకు చెప్పాలి.

8. ఎక్సైజు బాండ్లు పరిమితిపెంచి 1954 - 55 ఆర్థికసంవత్సరానికు పెంచాలి.

9. పొగాకు ఎక్సైజు చట్టం నిబంధనలనుంచి వర్జీనియా పొగాకును మినహాయించాలి. పన్నును సిగరెట్లు ఫ్యాక్టరీలనుంచి వసూలు చెయ్యడానికి వీలుగా కొత్త బిల్లు తేవాలి.

10 దేశవాళీ పొగాకులోని చవకబారు రకాలమీద పన్ను రద్దుచేయాలి

11. చిరాకర్జాలు జాగ్రత్తపెట్టడం లైసెన్సులు సంపాదించడం చెడక రైతులకు లేశంగా చేయ్యాలి. ఇట్లా వాడకానికై పన్ను లేకుండా పరిచి పెట్టే పరిమితిని కుటుంబానికి 250 పౌనుల వరకు పెంచాలి.

12. చిన్న వ్యాపారస్థుల, ఉత్పత్తిదారుల వినియోగంకోసం 'రీడ్రయింగు' యంత్రాన్ని గుంటూరులో నెలకొల్పాలి.

13 సరుకును విడుదలచేయడానికీ, నిలవచేయడానికీ తగిన ఏర్పాట్లు చేసే వరకూ మార్కెటు యార్డుల పరిసరాలవరకు గుంటూరు టుబాకో మార్కెటింగు కమిటీ ఆజ్ఞాపించాలి

14 వ్యాపారస్థుని ఆస్తి! ఆతడు చూపిన హామీ పరిమితులను గమనించి, అతని ఆర్థిక స్తోమతుకు తగిలి పరిమితి సరుకును కొనేటట్టుగా మరి పరచాలని గుంటూరు మార్కెటింగ్ కమిటీ ఆదేశించాలి

పైన చెప్పిన విషయాలను సాకల్యంగా గమనించి, వ్యాపారం కలిగిస్తారని ఆశిస్తున్నాను

ఈ మెమొరాండం గుంటూరు జిల్లా రైతుసంఘం తరఫున, గుంటూరు జిల్లా పొగాకు ఉత్పత్తిదారుల, వర్తకుల చిలకలూరిపేట సభలో 1958 జూలైనెలలో ఎన్నుకొన్న ప్రతినిధుల తరఫున తెలియచెప్పిన పార్లమెంటు సభ్యులు, శాసనసభ్యులు కేంద్ర వ్యాపార, వాణిజ్య మంత్రి శ్రీ టి టి కృష్ణమాచారిగారికి స్వయంగా అందజేశారు.

పంచాయితీ సభ

(మొదటి పేజీ తరువాయి)

అటు భూమిపన్ను, నీటి తీరువాయిలలో కి పంపుచెల్లింపులా? చట్టంలోని లోపాలుగా చెప్పబడినప్పటికీ, ఇది పూర్తిగా ఆచరణలోకి రావడంలేదన్నాడు.

పంచాయితీల ఆలనా, పాలనా చేసి, మౌలికంగా పంచాయితీల వ్యవహారం పరిష్కరించడానికి ప్రత్యేకంగా పంచాయితీల రిజిస్ట్రారు జనరల్ అనే పేరుతో ఒక ఉన్నతాధికారిని నియమించాలని, పోస్టాఫీసులలోవలే పనిచేస్తున్న లోకల్ బోర్డుల డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ల పదవులకు స్వస్తిచెప్పాలని కోరారు. ప్రతి జిల్లాలోను ప్రత్యేక ఇంజనీరింగ్ సిబ్బంది, జిల్లాకొక పంచాయితీ ఇంజనీరు, తాలూకాకొక పంచాయితీ ఓవర్సీయరు, గ్రామానికి లేదా గ్రామసమూహానికి రూరల్ వర్కర్సు, అడిటర్ సిబ్బందిని నియమించాలని సూచించారు. సహకార శిక్షణాలయాలలో పంచాయితీవుద్యోగాన్ని గురించి, గ్రామ పారిశుద్ధ్యం, ఇంజనీరింగును గూర్చి ప్రత్యేకంగా పాఠాలు సిలబస్‌లో చేర్చి బోధించాలని, ప్రతి నియోగులాంలో యిట్టి తరీఫీదును పంచాయితీ సిబ్బందికికూడ ఈయవచ్చునని సూచించారు.

నేడు పంచాయితీలకున్న ఆర్థిక ఉపపత్తి ఇండుపన్ను, బండ్లపన్ను, వృత్తిపన్ను వరకు పరిమితం చేయబడిందని, నూటికి తొంబైశాతాన్ని పూరిగుడిసెల, పంచత్వరాకి ఆకుమాసాలు మూసివేయడం వంటి బండ్లపైన జీవనభృతికి తహతహలాడు వివిధ వృత్తులవారిపైన ఏమి తన్నులు వేయగలం? అని ప్రశ్నించారు. గ్రామంలో ప్రభుత్వం వారు వసూలు చేసే పన్నులన్నింటిలోను, కాలువగట్టు గ్రామ పంచాయితీలకు జమకట్టాలనీ, భూమి పన్ను హక్కు యాభై శాతం పంచాయితీలకు సంక్రమింపజేయాలని కోరారు. రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు వికేంద్రీకరణ పద్ధతిని గ్రామ పరిపాలన జరపాలంటే, ఈ పని తప్పకుండా జరగాలన్నారు. ప్రారంభ దశలలో దుర్వ్యయాలు, తప్పులు దొరలవచ్చునని, కాని అనుభవంమీద అవన్నీ సరిదిద్దుకోవచ్చునని చెప్పారు.

శ్రీ తిమ్మారెడ్డి ప్రసంగం

ఆంధ్ర స్వపరిపాలన శాఖామంత్రి శ్రీ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డిగారు సభా సభనుప్రారంభించారు. మనకి స్వతంత్ర దేశమైనప్పటికి, పంచాయితీ ఎన్నికలు పోటీ లేకుండా జరగడం లేదని, కాని ఒక్క అత్మకూరు తాలూకాకు చెందిన చాల గ్రామాలలో పోటీ లేకుండా పంచాయితీ ఎన్నికలు జరిగినట్లు తాను విన్నానని చెప్పారు.

అంతర్జాతీయ రాజకీయాలతో పాటు మన రాజకీయాలు, పల్లె కక్షలు పంచాయితీలలో ప్రవేశించడం శోచనీయమన్నారు.

గతంలో పల్లెటూరి ప్రజలు ప్రభుత్వంనుండి ఏవిధమైన సహాయం 1954 - 55 ఆశించరాదు. పెంచాలి.

9. పొగాకు ఎక్సైజు చట్టం నిబంధనలనుంచి వర్జీనియా పొగాకును మినహాయించాలి. పన్నును సిగరెట్లు ఫ్యాక్టరీలనుంచి వసూలు చెయ్యడానికి వీలుగా కొత్త బిల్లు తేవాలి.

10 దేశవాళీ పొగాకులోని చవకబారు రకాలమీద పన్ను రద్దుచేయాలి

11. చిరాకర్జాలు జాగ్రత్తపెట్టడం లైసెన్సులు సంపాదించడం చెడక రైతులకు లేశంగా చేయ్యాలి. ఇట్లా వాడకానికై పన్ను లేకుండా పరిచి పెట్టే పరిమితిని కుటుంబానికి 250 పౌనుల వరకు పెంచాలి.

12. చిన్న వ్యాపారస్థుల, ఉత్పత్తిదారుల వినియోగంకోసం 'రీడ్రయింగు' యంత్రాన్ని గుంటూరులో నెలకొల్పాలి.

13 సరుకును విడుదలచేయడానికీ, నిలవచేయడానికీ తగిన ఏర్పాట్లు చేసే వరకూ మార్కెటు యార్డుల పరిసరాలవరకు గుంటూరు టుబాకో మార్కెటింగు కమిటీ ఆజ్ఞాపించాలి

14 వ్యాపారస్థుని ఆస్తి! ఆతడు చూపిన హామీ పరిమితులను గమనించి, అతని ఆర్థిక స్తోమతుకు తగిలి పరిమితి సరుకును కొనేటట్టుగా మరి పరచాలని గుంటూరు మార్కెటింగ్ కమిటీ ఆదేశించాలి

పైన చెప్పిన విషయాలను సాకల్యంగా గమనించి, వ్యాపారం కలిగిస్తారని ఆశిస్తున్నాను

ఈ మెమొరాండం గుంటూరు జిల్లా రైతుసంఘం తరఫున, గుంటూరు జిల్లా పొగాకు ఉత్పత్తిదారుల, వర్తకుల చిలకలూరిపేట సభలో 1958 జూలైనెలలో ఎన్నుకొన్న ప్రతినిధుల తరఫున తెలియచెప్పిన పార్లమెంటు సభ్యులు, శాసనసభ్యులు కేంద్ర వ్యాపార, వాణిజ్య మంత్రి శ్రీ టి టి కృష్ణమాచారిగారికి స్వయంగా అందజేశారు.

రూ. 50 బహుమతి

నా అన్నగారైన కనకాచల రామచంద్రరావు విజయవాడ రైల్వే యింజనీరింగు ఫ్యాక్టరీలో గుమాస్తా. ఇటీవల 38 సంవత్సరములు పనిచేసి, మరో చాంచల్యమనే ది 27-1 54న యిల్లు వదలివారు. గుండ్రని ముఖం, చామనచాయ, మధ్యకత్తరి లావు, క్రాపుగల తల, తెల్లని లుంగీ పంచె మర్చి ధరించెను. కుడి బుగ్గన పైపెదవికి సమీపమున పల్లటి పుట్టుమచ్చ వుంది. ఈ క్రింది అడ్రసుకు తెలిసిన వారికి రు. 25 లు; తోడ్కొని వచ్చినవారికి రు 50 ల బహుమతి.

శనగల రామదాస్,
C/o టి. ధనం నాయుడు,
రిటైర్డు ఎక్సైజు ఆఫీసర్
లక్ష్మీటాకీస్ వద్ద విజయవాడ 2.

దుర్గావిలాస్
మిలటరీ భోజనహోటల్
గవర్నరుపేట సెంటర్
విజయవాడ 2

8 - 2 - 54

శ్రీలక్ష్మీటాకీస్
అంతా మనవాళ్లే
యస్. వి. రంగారావు, సి.ఎస్. ఆర్. నరసింహారావు, కృష్ణకుమారి, జమున
4 వ వారం 3 ఆటలు

శ్రీలీలామహల్
BELOW THE SAHARA
సహారా మృగ ప్రళయం
(పంచరంగుల చిత్రం) 3 ఆటలు

శ్రీదుర్గాకళామందిరం
చంద్రహారం
తిరంజని, రామారావు, రంగారావు
5 వ వారం రెండు ఆటలు

శ్రీమారుతిసినిమా
మయూరపంఖ్
గోపాలర్ చిత్రము
కిశోర్‌సాహు, సుమిత్రాదేవి
మూడు ఆటలు

శ్రీఈశ్వరమహల్
ప్రేమ లేఖలు (తెలుగు)
రాజకుమార్, నర్గీస్
7 వ వారం రెండు ఆటలు

శేష్ మహల్
షబిస్తాన్
సధూ, నరీ, శ్యామ్, కళ్యాణ్
మూడు ఆటలు

సంపాదకులు, నిర్వాహకులు, ప్రచురణకర్త:— కాశీనాథుని నాగేశ్వరరావు:— నిర్వహణ స్వతంత్ర కళాకరన్స్ తిమ్మిరెడ్డి వారి స్వతంత్ర అచ్చు ప్రింటర్స్, లయన్స్ కాంపౌండు విజయవాడ. సంపాదకవర్గం:— మోటూరు హనుమంతరావు, [అధ్యక్షులు] కంఠంనేని సత్యనారాయణ, కాశీనాథుని నాగేశ్వరరావు